సూర్య 18వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 22 జనవరి 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 91
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య బ.అష్టమి మ.1.17, స్వాతి రా.1.00, వర్జ్యం లేదు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.41 నుంచి 12.24 వరకు

### కొవిడ్‌లో అనాథ చిన్నారులకు
# పీఎం కేర్ బాసట

- ఏకకాలం రూ.20 లక్షల సాయం
- చిన్నారుల సంరక్షణ బాధ్యత తీసుకున్న పీఎం
- తాజాగా సమర్పించిన ఆడిట్ స్టేట్‌మెంట్‌లో వెల్లడి
- దేశంలోని 31 రాష్ట్రాల్లోని 558 జిల్లాల అనాధలకు అండ



మాయదారి కొవిడ్ మహమ్మారి.. ఎన్నో కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఎంతో మంది తల్లిదండ్రులకు కన్నబిడ్డల్ని దూరం చేసి వారికి శోకాన్ని మిగిల్చగా.. ఎంతో మంది చిన్నారులకు వాళ్ల తల్లిదండ్రులను పొట్టనపెట్టుంది. అంతటి విషాద సమయంలో వీధిన పడిన ఎంతో మంది చిన్నారులు.. తల్లిదండ్రుల ఆలనాపాలనలకే కాదు.. కనీస పోషణకు సైతం నోచుకోక అనేక ఇబ్బందులు పడ్డారు.

6లో

### నక్సల్స్ లేని భారత్
# మా లక్ష్యం



6లో

- నక్సలిజం కొన ఊపిరితో ఉంది
- అణచివేసే దిశగా కీలక అడుగు
- ఎన్ కౌంటర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందన

ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. దీనిపై తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్స్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందన్నారు. ఇది నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్ లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉంది. సీఆర్‌పీఎఫ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగమయ్యాయి అని అమిత్ షా స్పందించారు.


# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



- 21 మంది మావోయిస్టులు మృతి
- మృతుల్లో అలిపిరి ఘటన సూత్రధారి చలపతి
- కులరైఘాట్ రిజర్వ్ ఫారెస్ట్‌లో ఎదురుకాల్పులు
- భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి లభ్యం

వివరాలు-6లో

### నష్టాల్లో స్టాక్
# మార్కెట్‌లు



5లో

- 1,235 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- రూ.7 లక్షల కోట్లు క్షీణించి రూ.424 కోట్లకు పడిపోయిన ఇన్వెస్టర్ల సంపద
- మార్కెట్‌ను దెబ్బతీసిన ట్రంప్ టారిఫ్ ప్రకటన

### అమెరికా గడ్డపై పుట్టిన పిల్లలకు
# పౌరసత్వం రద్దు

- భారతీయులపై భారీ ప్రభావం
- తల్లిదండ్రుల్లో ఒకరికైనా అమెరికా పౌరసత్వం ఉండాల్సిందే
- అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ట్రంప్ సంచలన నిర్ణయం

డొనాల్డ్ ట్రంప్ అమెరికా 47వ అధ్యక్ష హోదాలో వైట్ హౌస్‌లోకి అడుగుపెట్టిన తొలిరోజే పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో అత్యంత ముఖ్యమైనది జన్మతః పౌరసత్వంపై వేటు. దాదాపు 100 ఏళ్లగా అనుసరిస్తున్న విధానానికి స్వస్తి పలికింది.



6లో

## పేపర్ లీక్ యువత హక్కులను హరించడమే

- భాజపా పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకులు
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపణలు

6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### రాకెట్ తయారీకి
# స్కైరూట్‌తో ఒప్పందం




3లో

తెలంగాణకు పెట్టుబడుల పరంపర సాగుతోంది. విదేశాల పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, పెట్టుబడుల సాధనలో విజయ పరంపర సాగిస్తున్నారు. ఇప్పటికే యూనీలీవర్ సంస్థ నుండి పెట్టుబడులు రాగా, మరో కీలక ఒప్పందానికి సీఎం శ్రీకారం చుట్టారు.

### కృష్ణా యాజమాన్య బోర్డులో టీఎస్‌కు
# 71 శాతం వాటా ఇవ్వాలి


- కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం
- 50:50 నిష్పత్తిని అంగీకరించబోమనన్న ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు
- హైదరాబాద్ జలసౌధలో బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన సమావేశం
- వాటా ఇవ్వాలని కోరిన రాహుల్ బొజ్జ
- ఇరు రాష్ట్రాల వాదనలు విన్న కమిషన్




7లో


కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం ముగిసింది. హైదరాబాద్‌లోని జలసౌధలో బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, తెలంగాణ ఈఎన్సీ అనిల్ కుమార్, ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇంజినీర్లు, ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఏపీ, తెలంగాణ మధ్య నీటి వాటా, బోర్డు నిర్వహణపై భేటీలో చర్చించారు.

## అంతా ఇంతే!




మహా కుంభమేళాకు కాదు, మోనాలిసాతో సెల్ఫీ కోసమట

### ఫిబ్రవరి 5న మహా
## కుంభమేళాకు మోడీ



మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా .రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, హోంమంత్రి
లక్నో: ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్రాజ్లో జరుగుతున్న మహా కుంభమేళకు రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరవుతారని తెలిసింది.

వివరాలు-6లో

### రాజ్యాంగ విలువలను
# కాపాడాలి

- ప్రజల కోసం సంక్షేమ పథకాలు
- సత్ఫలితాలు ఇస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు
- ఆరు గ్యారెంటీల అమలు పాట్నాలో జరుగుతున్న సమావేశంలో ప్రసంగించిన స్పీకర్
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



3లో

### తెలుగురాష్ట్రాల్లో రెండు రోజుల పాటు
# భారీగా చలిగాలులు



2లో

వాతావరణ శాఖ అధికారులు. రెండు రోజుల పాటు ( జనవరి 21,22) ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.శ్రీలంకకు దిగువన అల్పపీడనం ఏర్పడింది . దీని ప్రభావంతో తమిళనాడువైపు బలమైన గాలులు వీస్తుండటంతో.. తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, లక్షద్వీప్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది.

### తెలంగాణలో సివిల్ సప్లైలో పనిచేస్తున్న
## హమాలీలు జీతాల పెంపు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న విషయం అందరికీ తెలిసిందే. పెట్టుబడుల సాధన లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో ఉన్నపటికీ, రాష్ట్రంలో పథకాల అమలుపై సీఎం అక్కడి నుండే ప్రత్యేక దృష్టి సారించారు.

3లో

### పేదల జోలికొస్తే
# ఖబర్దార్



2లో

రియల్ ఎస్టేట్ ఏజెంట్ చెంప చెల్లుమనిపించిన ఎంపీ ఈటల

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. పేదల భూములను కబ్జా చేశారంటూ రియల్ ఎస్టేట్ ఏజెంట్పై చేయి చేసుకున్నారు. ఎవరైనా పేదలపై దౌర్జన్యం చేస్తే ఖబర్దార్ అంటూ ఎంపీ ఈటల రాజేందర్ రియల్ ఎస్టేట్ బ్రోకర్లను హెచ్చరించారు.



# ఆహా ఏం రుచి.! అన్నప్రసాదంలో వడ ప్రసాదం

తిరుమల : శ్రీనివాసుడంటే ప్రపంచమంతా ఫేమస్సే.. అందుకే ఆయన దర్శనం కోసం ప్రపంచం నలుమూలలనుంచి రెక్కలు కట్టుకొని వాలిపోతుంటారు. ఒక్క శ్రీవారు మాత్రమే కాదు ఆయనకు ఎంతో ఇష్టమైన లడ్డూ అన్నా భక్తులకు ఎంతో ప్రీతి. అందుకే లడ్డూల కోసం క్యూలైన్లలో పోటీపడుతుంటారు భక్తులు. స్వామివారిని దర్శించుకుని వచ్చే భక్తులకు స్వామివారి ప్రసాదంగా చిన్న లడ్డూ అందిస్తారు. ఆ తర్వాత భక్తులు తమకు కావలసినన్ని లడ్డూలు కౌంటర్లలో కొనుగోలు చేసుకోవచ్చు. ఇక స్వామి దర్శనానికి వచ్చి, క్యూ లో నిలబడి నిలబడి అలసిపోయిన తన భక్తులకు కడుపారా భోజనం పెట్టి పంపిస్తారు స్వామివారు. ఆ అన్న ప్రసాదంలో ఇప్పుడు భక్తుల కోసం మసాలా వడను కూడా చేర్చారు.

అవును, టీటీడీ ధర్మకర్తల మండలి తీర్మానం మేరకు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం మెనూలో మసాలా వడను చేర్చారు. సోమవారం నుంచి భక్తులకు దీనిని వడ్డించడం ప్రారంభించారు. తొలిరోజు ఐదువేల వడలను ప్రయోగాత్మకంగా వడ్డించారు. మరో వారం పాటు పరిశీలించిన తరువాత పూర్తిస్థాయిలో అమలు చేస్తారని సమాచారం. పలువురు భక్తులు అన్నప్రసాదాల నాణ్యత, వడ అందించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల 10 నుంచి 19వ తేదీ వరకు మొత్తం 6.83 లక్షల మందికి శ్రీవారి వైకుంఠ ద్వార దర్శన భాగ్యం లభించింది. ఇక స్వామివారి హుండీ ఆదాయం రూ.34.43 కోట్లు సమకూరగా 1,13,132 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

## తెలంగాణలో రాకెట్ తయారీ

# స్కైరూట్‌తో సర్కార్ ఒప్పందం

### గర్వకారణమన్న సీఎం రేవంత్ రెడ్డి




దావోస్: తెలంగాణకు పెట్టుబడుల పరంపర సాగుతోంది. విదేశాల పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, పెట్టుబడుల సాధనలో విజయ పరంపర సాగిస్తున్నారు. ఇప్పటికే యూనీలీవర్ సంస్థ నుండి పెట్టుబడులు రాగా, మరో కీలక ఒప్పందానికి సీఎం శ్రీకారం చుట్టారు. తెలంగాణలో ఏకంగా ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటుకై స్కైరూట్ కంపెనీతో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని బృందం ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ ఒప్పందంపై ఇదొక శుభపరిణామమని సీఎం స్పందించారు. హైదరాబాద్కు చెందిన అంతరిక్ష సాంకేతిక రంగంలోని కంపెనీ స్కైరూట్ ఏరో స్పేస్తో దావోస్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో అవగాహన ఒప్పందం ఎంఓయుపై సంతకం చేశారు. ఒప్పందం ప్రకారం తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు స్కైరూట్ కంపెనీ దాదాపు రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఒప్పందం పట్ల తన ఆనందం వ్యక్తం చేశారు.సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ కు చెందిన సంస్థ అత్యాధునిక సాంకేతిక రంగంలో విజయం సాధించటం గర్వంగా ఉందన్నారు. తెలంగాణకు చెందిన యువకులు ప్రపంచంలోనే అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించటంతో పాటు, రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు అభినందించారు. స్కైరూట్ కంపెనీతో ప్రభుత్వ భాగస్వామ్యం అంతరిక్ష రంగంపై తమ వ్యూహాత్మక దృష్టిని చాటిచెవుతుందని అన్నారు. త్వరలోనే హైదరాబాద్ ప్రైవేట్ రంగ అంతరిక్ష కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా అభివృద్ధి చేస్తామన్నారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం మాకు సంతోషంగా ఉందని స్కై రూట్ కో ఫౌండర్ పవన్ కుమార్ చందన అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్, హైదరాబాద్ రైజింగ్ లక్ష్య సాధనలో భాగం పంచుకుంటామని అన్నారు. రాష్ట్రానికి అరుదైన ఒప్పందం కుదరడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో మెట్టు ఎక్కినట్లు కాంగ్రెస్ సోషల్ మీడియా ముమ్మర ప్రచారం సాగిస్తోంది.



గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జనవరి 25న నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించిన సీఈవో సుదర్శన్ రెడ్డి

## తెలంగాణలో సివిల్ సప్లైలో పనిచేస్తున్న

# హమాలీలు జీతాల పెంపు..

### కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం



హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న విషయం అందరికీ తెలిసిందే. పెట్టుబడుల సాధన లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో ఉన్నపటికీ, రాష్ట్రంలో పథకాల అమలుపై సీఎం అక్కడి నుండే ప్రత్యేక దృష్టి సారించారు. జనవరి 26 నుండి మూడు బృహత్తర పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రైతు భరోసా, కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరుకు ఇప్పటికే అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వారి జీతాల పెంపుకు చొరవ తీసుకుంది. తెలంగాణలో సివిల్ సప్లైలో పనిచేస్తున్న హమాలీలు ఎందరో ఉన్నారు. అలాగే స్వీపర్లు కూడ ఇక్కడ తమ విధులు నిర్వహిస్తున్నారు. మండల స్థాయి స్టాక్ పాయింట్లు, గ్రామ స్థాయి పాయింట్ల వద్ద కూడ విధులు నిర్వహిస్తున్నారు. అయితే వీరికి అందే జీతం చాలా తక్కువ. వీరి ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకున్న ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అది కూడ వారికిచ్చే వేతనాలను పెంచుతూ ఉత్తర్వులు కూడ జారీ చేసింది.సివిల్ సప్లై పరిధిలోని హమాలీలకు క్వింటాల్ కు ప్రస్తుతం రూ. 26 లు చెల్లిస్తారు. ఆ రూ. 26 లను ప్రభుత్వం రూ. 29 కి ప్రభుత్వం పెంచింది. అలాగే గోదాముల్లో పనిచేసే స్వీపర్లకు రూ. 5000 వేతనం అందుతోంది. ప్రభుత్వం రూ. 1000 పెంచగా, ఇక నుండి రూ. 6000 వేతనం వారు అందుకోనున్నారు. అంతేకాకుండ హమాలీ డ్రెస్ కుట్టు కూలీ ఛార్జీ గతంలో రూ. 1300 ఉండగా, ప్రస్తుతం రూ. 1600 చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అన్ని వర్గాల ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, అందరికీ మేలు చేకూరుస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడినట్లు హమాలీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ వేతనాల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందని స్వీపర్స్ తెలువుతున్నారు. ఎంతైనా ఇది ఇందిరమ్మ రాజ్యం.. ఈ రాజ్యంలో అందరి మేలు మా ప్రభుత్వ లక్ష్యం అంటున్నారు కాంగ్రెస్ నాయకులు.




# రాజ్యాంగ విలువలను కాపాడాలి

## సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి వైపు అడుగులు

- ప్రజల కోసం సంక్షేమ పథకాలు
- సత్ఫలితాలు ఇస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు
- ఆరు గ్యారెంటీల అమలుపై పాట్నాలో జరుగుతున్న సమావేశంలో ప్రసంగించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పాట్నాలో జరుగుతున్న 85వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ లో తెలంగాణ శాసన బృందం– శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు పాల్గొన్నారు. రాజ్యాంగ ఆవిర్భావం జరిగి 75 వసంతాలు అయిన సందర్భంగా రాజ్యాంగ విలువల బలోపేతానికి పార్లమెంట్, శాసనసభల తోడ్పాటు అంశంపై ఈరోజు ప్రసంగించిన శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. భారత రాజ్యాంగాన్ని అనుసరించి పార్లమెంట్ రూపొందించిన చట్టాలు దేశంలో ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడుతున్నాయి. తద్వారా దేశ ప్రజల హక్కులు రక్షించబడుతున్నాయి. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం, వస్తు సేవల పన్ను లతో పాటుగా విద్య, వైద్యం, సామాజిక న్యాయం వంటి అంశాలలో పార్లమెంట్ రూపొందించిన చట్టాలు ఈ దేశ పౌరులకు ఉపయోగపడుతున్నాయి. ప్రజాస్వామ్యం, సమన్యాయం, సమానత్వం లు ప్రాథమిక అంశాలుగా రూపొందించిన భారతదేశ రాజ్యాంగం గత డెబ్బై అయిదు సంవత్సరాలుగా ఈ దేశ ప్రజలకు మార్గదర్శనం చేస్తున్నది.భారత రాజ్యాంగ విలువలకు, మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ శాసనసభ పనిచేస్తుంది. తెలంగాణ ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పనలో, వాటిని చట్టాలుగా ఆమోదించడంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఒక మోడల్ గా ఉన్నది. మెజారిటీ ప్రజలకు సంబంధించిన వ్యవసాయం, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు, సామాజిక పథకాలు, మౌళిక వసతుల కల్పన వంటి కీలక అంశాలకు తెలంగాణ శాసనసభ ప్రాముఖ్యత ఇచ్చింది. ముఖ్యంగా రైతుల భూ వివరాలకు ఉపయోగపడే భూ భారతి చట్టం, యువతకు సంబంధించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వంటి చట్టాల రూపకల్పన ద్వారా తెలంగాణ శాసనసభ మెజారిటీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్నదని సగర్వంగా చెప్పగలను.రాష్ట్ర జనాభాలో మెజారిటీగా ఉన్న రైతుల ప్రయోజనం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం అధిక నిధులను కేటాయిస్తుంది. రైతు భరోసా పెంపు, రైతు భీమా అమలు ద్వారా రైతాంగానికి అండగా ఉన్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ గురుకుల, ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం మెస్ చార్జీలను భారీగా పెంచింది. విద్యార్థులకు అందుతున్న సేవలను పర్యవేక్షించడానికి ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ఉన్నతాధికారులు తరుచుగా గురుకుల పాఠశాలను తనిఖీ చేస్తున్నారు. మహిళలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుంది. ప్రభుత్వ బస్సులలో చిరు ఉద్యోగ, వ్యాపారాలు చేసే మహిళలు మరియు విద్యార్థినులకు ఉచిత ప్రయాణంతో ఆర్థిక భారం తగ్గింది. రూ. 500 లకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ తో మహిళలకు గృహ నిర్వాహణ సులభమైంది. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకుంటూ తెలంగాణ ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే చట్టాల రూపకల్పనకు కృషి చేస్తున్న తెలంగాణ శాసనసభ్యులను అభినందించినట్లు తెలిపారు. మనమందరం రాజ్యాంగ విలువలను పాటిస్తూ ఇదే విధమైన స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై అభ్యర్థులపై కాంగ్రెస్ మల్లగుల్లాలు

### కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డికి మరో చాన్స్




హైదరాబాద్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఖరారు అయినట్లేనా? గాంధీభవన్ పెద్దలు ఆ ఆశావహుడికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసారా? ఇంతకాలం ప్రచారానికే పరిమితం అయిన ఆ క్యాండెట్ నాలుగు జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలని కలుస్తూ.. మద్దతు కోరుతుండటంతో ఆయనకి లైన్ క్లియర్ అయినట్లే అంటున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రెస్టేజియస్గా తీసుకున్న కాంగ్రెస్ ఈ సారి సిట్టింగ్ ఎమ్మెల్సీని కాదని.. ఎన్నో వడపోతల తర్వాత ఆయనని ఓకే చేసిందంట. ఇంతకీ కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేయబోయే అభ్యర్థి ఎవరు?

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్రెడ్డి పదవీ కాలం మార్చితో ముగియ నుంది. దాంతో ఆ స్థానానికి ఎన్నికల కమిషన్ త్వరలో షెడ్యూల్ విడుదల చేయనుంది. ఆ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు ఇప్పటికే బీజేపీ తమ అభ్యర్థిని ప్రకటించింది. బీఆర్ఎస్ అసలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తుందా? లేదా? అన్నది క్లారిటీ లేదు. దానికి సంబంధించి కారు పార్టీలో ఆశావహులు కూడా కనిపించడం లేదు. పార్టీ ముఖ్య నేతలు కూడా దానిపై సడీ సప్పుడూ చేయడం లేదు.

ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం పరిధిలోని నాలుగు పార్లమెంట్ సెగ్మెంట్లలో బీజేపీ ఎంపిలే ఉన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నారు . అటు బీజేపీ ఎంపీలు, ఇటు కేంద్ర మంత్రికి ఈ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది.. ఆ క్రమంలో అసలు పోటీ బీజేపీతోనే అని భావిస్తున్న కాంగ్రెస్ బలమైన సామాజిక వర్గం, అన్ని విధాలా బలమైన అభ్యర్థి కోసం పెద్ద కసరత్తే చేస్తుంది. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న జీవన్రెడ్డి బీజేపీని ఎదుర్కోవడానికి సరిపోరని భావిస్తున్న కాంగ్రెస్ పెద్దలు కొత్త అభ్యర్థి కోసం అన్వేషించి ఫైనల్ చేసినట్లు తెలిసింది. జీవన్ రెడ్డి సామాజిక వర్గానికే చెందిన నరేందర్ రెడ్డి పేరు కూడా పరిశీలించిన కాంగ్రెస్ ఆయన వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఆర్థికంగా అండదండలు అభ్యర్థి కావాలి కాబట్టి జీవన్ రెడ్డి కాకుండా నరేందర్ రెడ్డినే బరిలోకి దింపాలని భావిస్తున్నారంట. మొదటినుండి కుడా నరేందర్రెడ్డికి కాంగ్రెస్తో సత్సంబంధాలు ఉన్నయి. గత పదిహేను సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి సపోర్ట్ చేస్తూ వస్తున్నారు. గత ఎమ్మెల్యే , ఎంపి ఎన్నికలలో కూడా టికెట్ ఆశించారు. కాని సామాజిక సమీకరణాలు అనుకూలించక పోవడంతో అవకాశం దక్కలేదు.

నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికలలో ఖచ్చితంగా పోటీ చేయాలన్న ఉద్దేశంతో ఆరునెలల ముందు నుంచే అస్త్రాలని సిద్ధం చేసుకుని ప్రచారంలో దూసుకుపోతున్నాడు. గత ముప్పై ఏళ్లకి పైగా విద్యారంగంలో ఉండడం ఆయనకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కలిసివచ్చే అంశంగా మారింది. ఇప్పటికే తన పూర్వ విద్యార్థులు, తన స్టాఫ్తో దాదావుగా అరునెలలుగా గ్రాడ్యుయేట్ ఓటర్లలో ప్రచారం కొనసాగిస్తున్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేతగా వూట్కూరి నరేందర్ రెడ్డి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అందరికీ సుపరిచితులే.కరీంనగర్ లో అల్ఫోర్స్ కళాశాల ప్రారంభించిన నరేందర్రెడ్డి ఇప్పుడు ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి అదిలాబాద్, ఉమ్మడి నిజామాబాదు జిల్లాల వ్యాప్తంగా అల్ఫోర్స్ శాఖలు నిర్వహిస్తున్నారు. నాలుగు జిల్లాలలో పరిచయం అక్కరలేని పేరు నరేందర్ రెడ్డిది. అరునెలల నుండి నాలుగు జిల్లాల పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ పట్టభద్రుల ఓటర్లు నమోదు చేపించడంలో సక్సెస్ అయ్యారు. ఇప్పటికే పీసీసీ పెద్దలు, ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల ఆశీర్వాదాలు తీసుకున్నారంట. ఇటీవల ముఖ్యమంత్రి వేములవాడ పర్యటనకి వచ్చిన సందర్భంగా పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ హోర్డింగ్లు, స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి అందరి దృష్టిలో పడ్డారు.

ఇన్ని రోజులు పట్టభద్రుల ఓటర్లని కలుస్తూ మద్దతూ కోరిన అయన ఇప్పుడు ట్రెండ్ మార్చి నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే లని కలుస్తూ మద్దతు కూడ గట్టుకునే పనిలో పడ్డారు. ఇప్పుడు అదే నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు అయిందన్న ప్రచారానికి బలం చేకూరుస్తుంది. అధిష్ఠానం నుంచి గ్రీన్సిగ్నల్ రావడం వల్లే ఆయన వరుసగా ప్రజాప్రతినిధులను కలుసున్నారన్న ప్రచారం జరుగుతుంది. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్ కూడా నాలుగు జిల్లాల నేతల అభిప్రాయ సేకరణ చేపట్టారంట. దాంతో చాలా మంది కాంగ్రెస్ సీనియర్లు, ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి పేరు ప్రతిపాదించారంట. మొదటి నుంచి సీనియార్టీ దృష్ట్యా ఎమ్మెల్సీ టికెట్ తిరిగి జీవన్ రెడ్డికే ఇస్తారని ప్రచారం జరిగింది. టీ పీసీసీ నాయకత్వం కూడా జీవన్ రెడ్డి పేరొక్కటే ఢిల్లీ అధిష్టానానికి పంపిందంట. అయితే నెలరోజుల వ్యవధిలో సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఎమ్మెల్సీ సీటును ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలని కాంగ్రెస్ భావిస్తుంది. సామాజికంగా, ఆర్థికంగా బలం గా ఉన్న వారు అయితే ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధిస్తామని, ఎట్టి పరిస్థితిల్లో పట్టు సడల కూడదన్న పట్టుదలతో నరేందర్ రెడ్డి పేరుని ఒకే చేసినట్లు ప్రచారం జరుగుతుంది. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకి కూడా నరేందర్ రెడ్డి పేరుని కన్ఫర్మ్ చేస్తూ ఆయనకు సహకరించాలని ఆదేశాలు వెళ్లాయంట. అందుకే ఎమ్మెల్యేలు కూడా నరేందర్ రెడ్డి కే కన్ఫర్మేషన్ అవుతుందని క్యాడర్కి చెవ్తున్నారంట. మరి అఫిషియల్ ప్రకటన ఎప్పుడుంటుందో చూడాలి.

# బుద్ధ భవన్ ప్రక్కన హైడ్రా పోలీస్ స్టేషన్..

- పరిశీలించిన కమిషనర్
- కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష..



హైదరాబాద్‌: బుద్ధ భవన్ ప్రక్కన హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. బుద్ధ భవన్ పక్కనే వున్న భవనంలో హైడ్రా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. హైడ్రా పోలీసు స్టేషన్కు ఉద్దేశించిన భవనాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం.. హైడ్రా పోలీసు స్టేషన్లో కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష చేపట్టారు. పోలీసు స్టేషన్ తరహాలోనే లోపల గదులు, కేబిన్ల నిర్మాణాలు ఉండాలని కమిషనర్ సూచించారు. స్టేషన్ అధికారుల క్యాబిన్లతో పాటు ఫిర్యాదుదారులకు కల్పించాల్సిన వసతులపై సమీక్ష నిర్వహించారు. హైడ్రా పోలీసు స్టేషన్ సైన్ బోర్డులు ప్రముఖంగా కనిపించేలా చూడాలని కమిషనర్ రంగనాథ్ ఆదేశాలు ఇచ్చారు. పోలీసు స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల వాహనాల పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని సూచనలు ఇచ్చారు. హైడ్రాకు విస్తృతమైన అధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. నగరంలోని జలాశయాలు, చెరువులు, మరియు ఇతర ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ ఏజెన్సీని ఏర్పాటు చేసింది. అయితే, ఈ సంస్థ ఏర్పాటుకు సంబంధించి చట్టపరమైన అధికారం గురించి వివాదాలు తలెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం నిబంధనలను మరింత స్పష్టంగా రూపొందించింది. హైడ్రా దాని ప్రత్యేక అధికారాలతో నగరంలో అవినీతి, అక్రమ కబ్జాలు, మరియు ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. నగరంలోని విలువైన ఆస్తులను పరిరక్షించడంలో ఈ ఏజెన్సీ మరింత శ్రద్ధ వహించనుంది.

# 28 నుండి దేవుని కడప వెంకన్న బ్రహ్మోత్సవాలు

తిరుపతి : కడప జిల్లా దేవుని కడపలో గల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ ను టిటిడి ఈవో జె.శ్యామలరావు ఆవిష్కరించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని ఈవో ఛాంబర్లో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. జనవరి 28 నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి.

ఇందులో భాగంగా జనవరి 28వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల మధ్య అంకురార్పణ జరుగనుంది. జనవరి 29వ తేదీ ఉదయం 9.30 గంటలకు మీన లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.

ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం 10 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ.300/- చెల్లించి గృహస్తులు (ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఫిబ్రవరి 7వ తేదీ సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం భక్తులు పుష్పాలను సమర్పించవచ్చు.

ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, భక్తి సంగీత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, సిఈ శ్రీ సత్యనారాయణ, డిప్యూటీ ఈవోలు శ్రీ నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి తదితర అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :

29-01-2025
ఉదయం ధ్వజారోహణం,
రాత్రి చంద్రప్రభ వాహనం.
30-01-2025
ఉదయం సూర్యప్రభవాహనం,
రాత్రి పెద్దశేష వాహనం.
31-01-2025
ఉదయం చిన్నశేష వాహనం,
రాత్రి సింహ వాహనం.
01-02-2025
ఉదయం కల్పవృక్ష వాహనం,
రాత్రి హనుమంత వాహనం.
02-02-2025
ఉదయం ముత్యపుపందిరి వాహనం,
రాత్రి గరుడ వాహనం.
03-02-2025
ఉదయం కల్యాణోత్సవం,
రాత్రి గజవాహనం.
04-02-2025
ఉయం రథోత్సవం,
రాత్రి ధూళి ఉత్సవం.
05-02-2025
ఉదయం సర్వభూపాల వాహనం,
రాత్రి అశ్వ వాహనం.

### సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌కు గుండెపోటు



డెహ్రాడూన్: సికింద్రాబాద్ భారాస ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అస్వస్థతకు గురయ్యారు. డెహ్రాడూన్ పర్యటనలో ఉన్న ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పద్మారావుకు స్టంట్ వేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు.

**PUBLIC NOTICE**

It is hereby informed to the general public that my client Shri Veldi Satyanarayana son of Veldi Ramdas (late), residing at H.No.12-11-1332/B, Boudhanagar, Warasiguda, Secunderabad – 500 061, have entered into an Agreement of Sale with Shri Reddamaina Raghupathi son of Yadaiah (late), residing at H.No.3-24, Madinpur village, Kukunoorpally Mandal, Siddipet District, Pin code no.502 301 for the purchase of agricultural land situated at Madinpur Village, Kukunoorpally Mandal, Siddipet District Pin: 502 301 bearing Survey No.145ఇ2/3, measuring 0.20 acres (hereinafter referred to as "the said property").
If any person(s) has any claim, right, title, interest, or objection in respect of the said property, they are hereby requested to inform me in writing, along with valid supporting documents, within 15 days from the date of publication of this notice, failing which it will be presumed that there are no such claims, and my client shall proceed with the registration of the said property.
Objections, if any, may be submitted to:
M Jaganmohan, High Court Advocate,
C/o Veldi Satyanarayana,
12-11-1332/B, Boudhanagar, Warasiguda
Secunderabad – 500 061.
Contact No. 98490 16105
Date: 18th January 2025 | Place: Hyderabad

# బడులు, గుడుల జోలికి వస్తే ఊరుకోం..

- హౌసింగ్ బోర్డు అధికారుల తీరుపై ఆగ్రహం
- అమ్ముకోవడం.. సొమ్ము చేసుకోవడమేనా?
- జాతీయ జెండా దిమ్మెను తొలగిస్తారా?
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వం అంటే ప్రజల గురించి ఆలోచించాలి. ఆలయాలు, పాఠశాలల కోసం స్థలం వదిలి పెట్టకపోతే ఎలా ? స్థలాలను అమ్ముకొని సొమ్ము చేసుకోవడమే మీ పనా అంటూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం కేపీహెచ్బీలోని గోవర్ధనగిరి కొండపై కల్యాణ మండపాన్ని హౌసింగ్బోర్డు అధికారులు సీజ్ చేయడంతో సోమవారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడికి వచ్చిన స్థానికులు సీల్ తొలగించేదెప్పుడు ? ఎలా అని ఎమ్మెల్యేని అడగడంతో భక్తుల మనోభావాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, సీల్ తొలగించే బాధ్యత ఆ వేణుగోపాల స్వామి హౌసింగ్బోర్డు అధికారుల కళ్లు తెరిపిస్తారని ఎమ్మెల్యే జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల గురించి ఆలోచించడం మరిచిపోయి ఖాళీగా ఉన్న స్థలాలు, బడులు, గుడులకు కూడా లేకుండా అమ్మి సొమ్ముచేసుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. ముందు 10శాతం స్థలాలను హౌసింగ్బోర్డు ప్రజలకు చూపించిన తర్వాతనే వేలం వేయాలని, లేదంటే ఈనెల 24న జరిగే వేలం పాటను స్థానికులు, కార్పొరేటర్తో కలిసి అడ్డుకుంటానన్నారు. బడులు, గుడుల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. 100 గజాలలోవు ఉన్న స్థలాలను జీవో నంబర్-6 ప్రకారం వేలం కాకుండా పక్కనే ఉన్న వారికి కేటాయించాలని తెలిపారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా వేలం వేసే విషయంలో పునరాలోచించాలని, ప్రజలకు చెందాల్సిన స్థలాలను అమ్ముకొని సొమ్ముచేసుకుంటామంటే చూస్తూ ఊరుకుంటామా ? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క గజం అయినా అమ్మామా? కబ్జాకోరులు, న్యాయస్థానాల్లో ఉన్న 24 ఎకరాలను కాపాడుకున్న చరిత్ర బీఆర్ఎస్ పార్టీకే చెందుతుందన్నారు. వేణుగోపాల స్వామికి ధూపదీప నైవేద్యాలు, ఆలయ నిర్వాహణ, భక్తుల సౌకర్యార్థం కల్యాణం మండపం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా చడీచప్పుడు కాకుండా సీజ్ చేయడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు.కేపీహెచ్బీ ఒకటో రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా ఎగురవేసే దిమ్మెను తొలగించి కాంగ్రెస్ పార్టీ దిమ్మెకు జాతీయ జెండా పెట్టడంపై మాధవరం ఆగ్రహించారు. తాను సొంత నిధులతో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే దాని ముందున్న దిమ్మెను జీహెచ్ఎంసీ తొలగించడం ఏంటి? వెంటనే పాత దిమ్మెను పునఃనిర్మించి జాతీయ జెండాను కట్టాలని, లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కేపీహెచ్బీ రమ్యగ్రౌండ్ స్థలం మాది అని ఇటీవల హౌసింగ్బోర్డు అధికారులు బోర్డులు పాతిన విషయం తెలిసిందే.

అదే గ్రౌండ్లో బాస్కెట్బాల్ ఆడుతున్న వైపు ప్రహరీ కూలిపోయి నెలలు గడుస్తున్నా ఎందుకు పునఃనిర్మించలేదని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఆన్లైన్లో కూడా రమ్యగ్రౌండ్ జీహెచ్ఎంసీ అని ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ సతీష్ అరోరా, అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజేష్ రాయ్, మందలపు సాయిబాబు చౌదరి, జన్నుసాయి, పాతూరి గోపి తదితరులు ఉన్నారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-20, ఎస్ఎల్‌పి జోన్:GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.43/EE/CIR-20/SLPZ/GHMC/1/2024-25, తేదీ: 21-01-2025
పని వర్గీకరణ: ఇతర పనులు. అంచనా వ్యయం (రూ. లలో) : 30,03,137.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 22-01-2025 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం: 29-01-2025 మ॥ 3.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ -20, ఎస్ఎల్‌పి జోన్, GHMC, సెల్: 9154834248.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
సర్కిల్-20, GHMC

DIPR.RO.No.9441-PP/CL/Advt/1/2024-25 , Dt: 21-01-2025




అమెరికా నూతన 47 వ అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అనేక విషయాలలో కొత్త మార్పులు రాబోతున్నాయి. బైడెన్ చేసిన కొన్ని విషయాలపై సమీక్ష చేసే అవకాశం ఉంది. ఆయన చర్యలలో ముఖ్యంగా అమెరికాకు వలస వస్తున్న వారిని నిరోధించడం ఒకటి కాగా, మరొకటి విదేశీ జంటలకు అమెరికాలో జన్మించిన పిల్లలకు పౌరసత్వాన్ని రద్దు చేయటం. అమెరికాలో జన్మిస్తే ఆటోమాటిక్ గా పౌర సత్వం ఉంటుంది. ఇది మార్చాలి అంటే అనేక చిక్కులు వస్తాయి. పౌరసత్వ జోలికి వెళ్లకుండా, అమెరికాను బలోపేతం చేయడం మెదలు పెడితే బాగుంటుంది. విశ్వశాంతి కొరకు కూడా ట్రంప్ పాటుపడాలి. గాజ లో కాల్పుల విరమణ ఆగిన దరిమిలా రష్యా, ఉక్రెన్ యుద్ధం కూడా ముగిసి పోతే ట్రంప్ కు మంచి పేరు వస్తుంది. ఇప్పుడు రష్యా, ఉక్రెన్ యుద్ధమే అడ్డంకి గా ఉంది. అటు ఉక్రెన్, ఇటు రష్యా కు మధ్య చర్చలకు అవకాశం కల్పించాలి. ఆయన ప్రవర్తనలో కూడా మార్పు రావాలి. కెనడా, గ్రీన్ లాండ్ దేశాలను మిత్ర దేశాలుగా చూడాలి. ఆ దేశాలతో సంభంధాలు మెరుగుపర్చుకొని పరిపాలన సాగించాలి. పనామా కలువపై పెత్తనం చేయ కూడదు. ఏదేని ఒక్క దేశం పై జౌక్యం చేసుకుంటే మచ్చ కూడా పడే

## అమెరికా లో కొత్త చరిత్ర

ప్రమాదం ఉంది. ప్రపంచంలోనే ఒక బలమైన దేశంగా అమెరికా ఉంది. ఆసియా లోని చైనాతో సంబంధాలు, ఉత్తర కొరియా తో, దక్షిణ ఆసియాలో భారత్ తో సంభంధాలు మెరుగు పరచుకోవాలి. భారత్ తో ఏలాగూ మంచి మైత్రి ఉంది. మోదీకి మంచి మిత్రుడు కూడా. ఈ విషయంలో ఆందోళన అవసరం లేదు. చిన్న దేశాల సార్వ బౌమాత్వాన్ని కాడాలి. ఆయా దేశాలకు ఆర్థిక సహకారం కూడా అందించాలి. అమెరికా లోని భారత్ టెక్కిల ప్రయోజనాలు కాపాడాలి. కచ్చితమైన పాస్ పోర్ట్ ఉంటే ఎటువంటి ఆటంకాలు ఉండరాదు. అమెరికా ప్రభుత్వానికి ఎక్కువ పన్నులు భారత్ టెక్కిల ద్వారానే వస్తోంది. అమెరికాను సందర్శించే పర్యాటకులకు ఇబ్బందులు కలిగించ రాదు. పర్యాటకు ల ద్వారానే గణనీయ మైన ఆదాయం అమెరికాకు వస్తోంది. అయితే భారత్ నుంచి ఏ వస్తువులు తీసుకు రావచ్చు, ఏవి తీసుకు పోరాదు అని ఒక బోర్డు విమానాశ్రయాలలో ఉంటే ఎంతో మంది కి ప్రయో జనం కలుగుతుంది. చాలా మంది వస్తువుల విషయంలో పలు ఇబ్బందులు పడుతున్నారు. అమెరికాలో ఆరు నెలలు ఉన్న తరువాత మళ్ళీ ఎప్పుడు అమెరికా రావొచ్చు అనే విషయం మీద స్పష్టత ఉండాలి. ఇవన్నీ ట్రంప్ చేస్తే ఎంతో మంది భారత పర్యాటకులకు ఒక అవగాహన వస్తుంది. అమెరికాలో ముఖ్యంగా 'తుపాకీ 'కల్చర్ ఉంది. దీన్ని అరికట్టాలి. గన్ లు కలిగి ఉండటం, పట్టుకుని తిరగటం నేరంగా ప్రకటించి, పూర్తిగా ప్రక్షాళన చేయాలి. ఇది ట్రంప్ తోనే సాధ్యం కావాలి. నేడు పబ్లిక్ కోరు కునేది అదే. విచ్చల విడిగా గన్ లు ఎవరూ ఉపయోగించరాదు. గన్ కల్చ ర్ గురించి ఏ అధ్యక్షుడు కూడా గట్టి నిర్ణయం తీసుకోలేదు. గన్ కలిగి ఉండటం గురించి ఓ సష్టమైన ప్రకటన చేయాలి. నేడు ఎంతోమంది కాల్పు ల ద్వారానే హతమవుతున్నారు. దీన్ని ఒక బలమైన చట్టం ద్వారా అరికట్టాలి. ఎంతో మంది విదేశీయులు కాల్పుల ద్వారానే మరణించడం బాధాకరం. అమెరికా లో కాల్పులు అనే మాటే భయానకంగా ఉంది. దీన్ని అరికడితే అటు విదేశీయులు ఇటు స్వదేశ్ణిలు సంతోషిస్తారు. ఒక అభివృద్ధి చెందిన దేశంలో కాల్పులు ఉండరాదు. పౌరులందరికి స్వేచ్ఛ ఉండాలి. అది గన్ స్వేచ్ఛ కాకూడదు. పౌరులందరిని గౌరవించడం మన విధి. అమెరికాలో ఉన్న స్వదేశి, విదేశీ పౌరులందరికి పూర్తి భద్రత ఉండాలి. ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలి. నేరాలు లేని దేశంగా అమెరికా ను తీర్చి దిద్దాలి. ప్రస్తుతం భీకరంగా సాగుతున్న రష్యా, ఉక్రెన్ యుద్ధం ముగించడానికి రెండు దేశాల మధ్య వారధి గా ఉండాలి. ఏదైనా చేస్తే అమెరికా తోనే సాధ్యం అనే విధంగా నిర్ణయాలు తీసుకోవాలి. ట్రంప్ అమెరికాలో కొత్త చరిత్ర కు నాంది పలుకుతాడని ఆశీద్దాం.

## విభజన హామీల మాటేమిటి?

కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గారి రాష్ట్ర పర్యటనలో అమిత్ షా గారు , ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు కేంద్రం రాష్ట్రానికి ఎంతో సహాయం చేస్తున్నదని ముక్త కంఠంతో చెప్పారు! కానీ చాలా అంశాల్లో స్పష్టత లేదు! ఉదాహరణకు రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ ఇస్తున్న రుణ భారం రాష్ట్రం మీదే పడుతుంది? అలాగే గతంలో పవన్ కళ్యాణ్ గారు విభజన చట్టం ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులు పై నియమించిన నిపుణుల కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రానికి 74 వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. ఆ నిధులు ఇంతవరకు జమ అయిన సమాచారం లేదు? సదరు నిపుణులు కానీ పవన్ కళ్యాణ్ గారు కానీ దీనిపై ప్రజలకు వాస్తవాలు చెప్పాలి! అలాగే రాజధాని అమరావతి లో ఆర్.బి.ఐ. తో సహా పలు కేంద్ర సంస్థలు కార్యాలయాలు ఏర్పాటు చేయవలసి ఉంది! ఇప్పటికే నెలకొల్పిన ఎయిమ్స్, పలు విద్యా సంస్థలు నిధులు, సిబ్బంది లేమి తో పూర్తి స్థాయిలో పని చేయని పరిస్థితి నెలకొంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహాలో ఆర్థిక సహాయం చేయవలసి ఉంది, అయినా కూటమి నేతలు ఈ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు! విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయిస్తేనే మనుగడ సాధ్యం అవుతుంది! ప్రతిపాదిత అమరావతి బాహ్య వలయ రహదారి వెడల్పు 72 మీటర్లకు కుదించడం సరికాదు, భవిష్యత్తులో రహదారి వెడల్పు చేయడం చాలా కష్టతరం అవుతుంది. దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఒడిషా, ఛత్తీస్ఘర్ రాష్ట్రాల సౌలభ్యం కోసం అమరావతిలో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి. ఇందువలన ఢిల్లీ సమస్యలకు కొంత ఉపశమనం కలుగుతుంది! రాష్ట్ర విభజన చట్టం లో అనేక లోపాలు ఉన్నాయి. ఉదాహరణకు ఆస్తులు ఏ రాష్ట్రంలో ఉన్నవి ఆ రాష్ట్రానికి చెందే విధంగా చట్టం చేసి అప్పులు మాత్రం జనాభా ప్రాతిపదికన పంచారు. ఇలాంటి దుర్మార్గపు నిర్ణయాల వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది! రాష్ట్ర విభజన రాష్ట్ర ప్రజలు కోరుకుంది కాదు! ఆస్తులన్నీ తెలంగాణా కి ధారాదత్తం చేసి అప్పుల భారం ఆంధ్రప్రదేశ్ ప్రజలపై వేశారు. విభజన ద్వారా రాష్ట్రానికి వచ్చిన అప్పు వాటా కేంద్రమే భరించాలి. రాష్ట్ర పాలకులు, ముఖ్యంగా పవన్ కళ్యాణ్ గారు ఈ విషయంలో రాష్ట్ర ప్రజల తరుపున కేంద్రంతో పోరాటం చేసి రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలి!

**గరిమెళ్ల రామకృష్ణ, 75699720580**

# ఇప్పటికైనా రీ- సర్వే సమస్యలు తీరేనా...?

**తలారి మారుతీ**
**9491661421**

■ భూమితో మానవ జీవితం అత్యంత సన్నిహిత సంబంధం ■ ఏపీలో క్షేత్రస్థాయి సర్వే లోటు పాట్లతో ఇబ్బందులకు గురైన ప్రజలు ■ వాటి పరిష్కారానికి నాటి ప్రభుత్వం చర్యలు తీసుకోవటంలో పూర్తిగా విఫలం ■ సంబంధిత ప్రక్రియ విధానం తో యావత్ రైతాంగం అయోమయం ■ రీసర్వే అవకతవకలను సరిదిద్దడం ప్రస్తుత ప్రభుత్వ తక్షణ కర్తవ్యం

భూమ్మీద జనాభా పెరిగే కొద్దీ, నివాస స్థలాలకు, వ్యవసాయ సంబంధిత ఉత్పాదకతకు భూమి చాలా అవసరం. భూమి ఒక సహజ వనరు మాత్రమే కాదు. అది మానవ జీవితంపై అత్యంత సన్నిహిత సంబంధం కలిగి ఉంది చారిత్రాత్మకంగా, భౌగోళికంగా, సాంఘికంగా, ఆర్థిక మరియు సామాజికంగా ఎంతో సమ్మిళితమై ఉన్నది. భూమి ప్రాథమిక వనరుగా, నివాసానికి యోగ్యమైనదిగా, వ్యవసాయానికి మరియు మానవుడు ఇతర జంతుజాలం ఆహార ఉత్పత్తిదారుగా ఎంతో అగ్రస్థానంలో ఉంది. అలాంటి భూమిని రక్షించడానికి మరియు సేద్యం చేస్తున్నటువంటి రైతుకు హక్కు కలిగించడానికి భూవివాదాల నుండి రక్షణ మరియు సాంత్వన చేకూర్చడానికి అనేక ప్రభుత్వాలు రెవెన్యూ సంబంధించినటువంటి భూవివాదాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల మన్ననలను పొందాయి. అలాగే సీలింగ్ చట్టం వచ్చిన తర్వాత భూస్వాముల యొక్క భూములను భూమిలేని దారిద్రరేఖకు దిగువనున్న అస్పృశ్యులకు, నిరుపేదలకు, వెనకబడిన తరగతులకు భూములు మంజూరు చేసినటువంటి ఘనత ప్రభుత్వాలకి ఉంది. అలాగే ప్రభుత్వ భూములను కూడా భూమిలేని నిరుపేదలకు డి పట్టాలు మంజూరు చేస్తూ ప్రజ లను ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధి చెందేలా వారి వ్యక్తిగత పరపతి పెంచేలా ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయి. అంతేకాకుండా దేవాలయ భూములకు రక్షణ కల్పిస్తూ అనేక చట్టాలు చేస్తూ వచ్చారు. ఇందులో భాగంగానే నాడు మాజీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి గారి అధినాయకత్వంలో"జగనన్న శాశ్వత భూహక్కు చట్టం" (రి సర్వే కార్యక్రమం) కార్యక్రమొకటి ఆంధ్రప్రదేశ్లో రూపుదిద్దుకుంది. అయితే అది క్షేత్రస్థాయిలో ప్రజలకు కాస్త ఇబ్బందులకు గురిచేసి, భూమి విస్తీర్ణంలో తేడాలు, జాయింట్ ఎల్పీఎంలు, సబ్ డివిజన్ సరిగా జరగకపోవడం తదితర అంశాల ద్వారా ప్రజల మన్నన పొందలేకపోయిందనేది క్షేత్రస్థాయి ప్రజల అభిప్రాయం. అయితే ఈ రీసర్వే లో వచ్చిన సమస్యలు, వాటి పరిష్కారానికి నాటి ప్రభుత్వం తీసుకున్న చర్యలు పూర్తిగా విఫలం కావడం. రైతుల దృష్టిలో ప్రభుత్వం వ్యవహారం, అలాగే సంబంధిత ప్రక్రియ విధానం రైతులకు అయోమయంగా తయారయ్యి, అనవసరమైన లంచాలు ఊబిలో చిక్కుకునేలా చేసాయన్నమాట వాస్తవం. మరి ఆ రీ సర్వే సమస్యల మీద ప్రస్తుతకూటమి ప్రభుత్వం యోచన ఏ విధముగా ఉన్నది. మళ్లీ దాన్ని పునః ప్రారంభించడం, లేదా రీసర్వే లోనే అవకతవకలను సరదిద్దడం, రీ సర్వేలో ఉన్నటువంటి లోపాలను గమనించి వాటి పరిష్కార మార్గాలను ఏ విధంగా పరిష్కరించగలదో భవిష్యత్తులో చూడాల్సి ఉంది...

**బ్రిటిష్ కాలం నాటి భూహక్కులు:** దాదాపు 200 సంవత్సరాలు భారతదేశాన్ని నిర్విరామంగా పరిపాలించిన ఆంగ్లేయులు వారి ఆదాయం కోసం ఎక్కువగా వ్యవసాయ సంబంధిత పన్నుల మీద, భూమిశిస్తూ మీద అత్యధికంగా ఆధారపడ్డారు. అంతేకాదు ఆ క్రమంలో వారు అనేక పన్నులు వసూలు చేసి బ్రిటిష్ ప్రభుత్వానికి అత్యంత రాబ డిని సమకూర్చేవారు. ఈ క్రమంలో వారు రైతులకు ప్రతి ఒక్కరికి భూమి హక్కు కల్పించాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా గవర్నర్ జనరల్ మేయో కాలములో భారతదేశంలో మొట్టమొదటిసారిగా వ్యవసాయశాఖను రూపొందించాడు. ముఖ్యంగా మద్రాస్ ప్రావెన్స్ లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం కూడా అనేక చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా ప్రతి రైతుకు భూ సరిహద్దును చూపించి ఆ భూమికి ఒక నెంబర్ను కేటాయించడం జరిగింది. దానినే మనం ప్రస్తుతం వాడుక భాషలో "సర్వేనెంబర్" అంటున్నాం. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం డైక్లాట్ అనేటువంటి ఒక శాశ్వత రిజిస్టర్ను తయారుచేసి అందులో ప్రతి ఒక్క రైతుకు తాను సాగు చేస్తున్నటువంటి ప్రతి పొలానికి ఒక నెంబర్ కేటాయిస్తూ వచ్చారు. వాటిని సర్వే నంబర్లు అంటున్నమని ఇదివరలోనే మనం తెలుసుకున్నాం. అయితే కొంతమంది రైతులు భూమిశిస్తూ సరిగ కట్టలేదు అటువంటి సందర్భంలో బ్రిటిష్ వారు రెవెన్యూ రికార్డుల యందు వారు పేర్లకు బదులుగా హక్కుదారుగా ఖాళీ ప్రదేశాన్ని లేదా చుక్కలను సూచించే వారు. ఆ చుక్కలనే ప్రస్తుతం చుక్కల భూములుగా మనం పరిగణిస్తూ ఉన్నాము. తర్వాత కాలంలో R.H ( రిజిస్టర్ హెూల్డింగ్ అంటే రిజిస్ట్రేషన్ చేయగల, రిజిస్టర్ చేయలేని భూముల రిజిస్టర్) నందు సదరు చుక్కల భూములకు శిస్తు కట్టిన వారికి పట్టా మంజూరు చేయ డం కూడా జరిగినది. అలా పట్టా మంజూరు చేసిన వారి భూము లకు రిజిస్ట్రేషన్ హక్కును కూడా కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ చుక్కల భూముల మీద విస్తృత స్థాయి చర్చలు జరిగిన తర్వాత జీవో నెంబర్: 575 ను ప్రకటించడం జరిగింది. ఈ జీవో ప్రకారం 08.06.1954 కు కన్నా ముందు ఎవరైతే చుక్కల భూములో పట్టాలు పొంది ఉంటారో, లేదా అసైన్మెంట్ చేయబడి ఉంటుందో వారికి కూడా రిజిస్ట్రేషన్ హక్కు కల్పించడం జరిగింది.



**అసలు నిషేధిత భూముల జాబితా 22(a) అంటే ఏమిటి, సమస్యలు ఏమిటి?:** నాటితెదేపా ప్రభుత్వం G.O.Ms.No 195మేరకు 2016వ సంవత్సరంలో నిషేధిత భూముల జాబితాను తయారు చేసిం ది. అసలు దీనిని ఉద్దేశం ఏమిటంటే ఇందులో ఐదు రకాలై నటు వంటి ప్రభుత్వ భూములు నమోదయి ఉంటాయి. ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా, రిజిస్ట్రేషన్ హక్కు కల్పించకుండా ప్రభుత్వ భూ ములకు రక్షణ కల్పించడం దీని యొక్క సదుద్దేశం. 22ఏ నందు 1) డి పట్టా మంజూరు కాబడిన భూములు, 2)ప్రభుత్వ భూములు ఉదాహరణకు వంకలు, వాగులు, రోడ్లు, గ్రామ కంటాలు, చెరువులు, నదులు, కాలువలు, రాస్తా పోరంబోకు, గడ్డి భూములు, ఇసుక మైదానాలు వగైరా, ఇక 3) దేవాదాయ శాఖకు చెందిన భూములు, 4) సీలింగ్ భూములు (భూస్వాముల నుంచి ప్రభుత్వం స్వాధీ నం చేసుకుని భూమిలేని నిరుపేదలకు ఇచ్చిన భూములు) 5) డి పట్టా మంజూరు అయినప్పటికీ రిజిస్ట్రేషన్ కాబడిన భూములు జాబితా. ఇలా ఐదు రకముల భూములను ప్రభుత్వ భూములుగా పరిగణించి వాటిని రిజిస్ట్రేషన్ కాకుండా, ప్రభుత్వ భూములను రక్షించడానికి రిజిస్ట్రేషన్ హక్కు కల్పించకుండా కాపాడుకోవడానికి సదరు నిషేధిత భూముల జాబితాను తయారు చేయడం జరిగింది. అయితే జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత సదరు నిషేధిత జాబితా నందు 2005 కన్నా ముందు డి పట్టా మంజూరు చేసిన భూములకు రిజిస్ట్రేషన్ హక్కు కల్పిస్తూ జీవోలు కూడా విడుదల చేయడం జరిగింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాని మీద విస్తృతమైనటువంటి పరిశీలన చేసి, క్విడ్ ప్రోకో ఏమైనా జరిగిందా? అనే ఉద్దేశంతో దానిలో ఉన్నటువంటి అవకతవకలను గ్రహించి ప్రస్తుతం రెవెన్యూ రికార్డుల యందు ఫ్రీ హెూల్డ్ రైట్స్ ఇచ్చిన డి పట్టా భూములు లావాదేవీలు జరగకుండా రిజిస్ట్రేషన్లు, మీసేవ నందు పట్టాదారు పాసుపుస్తకాలు కోసం దరఖాస్తు చేయడానికి సదుపాయం లేకుండా చేసింది. దానిమీద విస్తృ తమైనటువంటి, మరియు క్షేత్రస్థాయి పరిశీలన తరువాత ప్రభుత్వం మళ్ళీ తదుపరిచర్యలు తీసుకునే యోచనలో ఉంది.

అయితే నిషేధిత భూముల జాబితాలో కూడా అనేక పొరపాట్లు జరిగాయి. అందులో అత్యంత ముఖ్యమైనవి ఎవరికైనా సీలింగ్ భూములు అసైన్మెంట్ చేసినప్పుడు సబ్ డివిజన్ చేసి సర్వే నెంబర్ను రెండు భాగాలుగా విభజించిన తర్వాత వాటికి డిపట్ట మంజూరు చేస్తారు. అయితే నిషేధిత భూములు జాబితా తయారు చేసేటప్పుడు పూర్తి సర్వే నెంబర్ను జాబితాలో ఉంచడం వల్ల పట్టా భూమి కలిగినటువంటి వ్యక్తులు చాలా అవస్థలు పడుతున్నారు. తమ భూములు ఆస్తులుగా భావించినటువంటి రైతులు తమకు అవసరమైన సమయం లో తనకా పెట్టడానికి, అమ్మడానికి, దానవిక్రయం చేయడానికి ఇతరత్రా లావాదేవీలు రిజిస్ట్రేషన్ చేయడానికి కుదరడం లేదు. ఈ విషయమే క్షేత్రస్థాయిలో మండల తహసీల్దారులు మీసేవ ద్వారా నిషే ధిత భూముల జాబితా నుంచి సదర భూములను తొలగించడానికి కలెక్టర్ కార్యాలయాలకు సిఫారసు చేసినప్పటికీ, సంబంధిత దస్త్రాలు కలెక్టర్ వారి కార్యాలయాల్లో మగ్గుతున్నాయి. వాటిని పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. అంతేకాకుండా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నటువంటి అధికారులు సంబంధిత నిషేధిత భూములో సర్వే నంబర్ను తొలగించడానికి ఆర్ హెచ్, చేతివ్రతతో కూడిన ఈసీ, ఆన్లైన్ ఈసి, లింకు డాక్యుమెంట్లు ఇతరత్రా దస్తావేజులు అడగడం ద్వారా రైతులు విపరీతమైనటువంటి ఖర్చులు, మరియు లంచాలు ఇచ్చి రిజిస్టర్ కార్యాలయాల్లో తమ హక్కుకు సంబంధించిన పత్రాలు తీసుకుని కలెక్టర్ చుట్టూ తిరగడం తప్ప వేరే గత్యంతరం లేని పరిస్థితి రైతులలో ఏర్పడింది. అయినా ఇప్పటికీ పరిష్కారం కాక కలెక్టరేట్ల చుట్టూ తిరుగుతున్నారు. అంతే కాకుండానిషేధిత భూముల రిజిస్టర్ నందు పట్టా భూములు కూడా నమోదు కావడం రైతుల పాలిట శాపంగా మారింది.

**(మిగతా రేపటి సంచికలో)**

# నాయకులు మాట్లాడే పద్దతి మార్చుకోవాలి



**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,**
**9290826988**

■ వ్యక్తిగత నిందారోపణలు చేయడం నిత్య కృత్యం ■ చట్టసభల లోనూ ప్రత్యర్థులపై ఇష్టమొచ్చిన తిట్లు ■ రాయలేని భాషలో మాట్లాడటం ఆందోళన కర విషయం ■ వ్యక్తిగత దూషణ లు, ఒకరిపై ఒకరు అవాకులు, చవాకులు ■ ఇండ్ల పై దాడులు , భౌతిక దాడులకు పాల్పడటం అలవాటైన వైనం

తెలంగాణ రాష్ట్రం లోని అధికార, ప్రతిపక్ష నాయకులు భూతాలు మాట్లాడటమే రాజకీయం అన్నట్లు వ్యవహారిస్తున్నారు. లొట్టపీసు కేసులు, లొట్ట పీసు ముఖ్యమంత్రి, బజార్ లో చూస్కుందాం రండి, రాష్ట్రం ను పట్టించుకోని వ్యక్తి ఢిల్లీ ని ఉద్దరిస్తారా! దొంగనే వేరే వాళ్ళను దొంగ అంటున్నారు. తాను జైలుకు పోయాడు కాబట్టి తమను జైలుకు పంపాలని చూస్తున్నారు. వ్యక్తిగతంగా పేరుతో సంబోధిస్తూ వ్యక్తిగత నిందారోపణలు చేయడం నాయకులకు నిత్య కృత్యం అయ్యింది.

తెలంగాణ రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష నాయకులు మాట్లాడే పద్ధతిని, బహిరంగ సభలలో ప్రసంగించే పద్దతులు మార్చుకోవాలి. ఎన్నికలు రాగానే గతంలో నాయకులు వారి, వారి సిద్ధాంతాలు, ఆశయాలు, గెలిస్తే ప్రజలకు ఏం విధమైన అభివృద్ధి పనులు చేస్తారో తమ మాటల ద్వారా, బహిరంగ సభలలో ప్రసంగాల ద్వారా వివరించేవారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు ఎన్నికల ద్వారా ఎన్నుకొని చట్టసభలకు పంపితే నాయకులు తమ ప్రత్యర్థులను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. సన్యాసి, బొందపెడతం, తాట తీస్తా ,పోరంబొకు వెధవలు, నరకుతం, చంపుతం, మేమెంటో తెలిసేలా చేస్తాం, బస్తీ మే సవాల్, తలమాసినోడు, ఏసితొక్కుతా, హెూంగార్డు, బ్రాండీషాపులో పనిచేయడానికి పనికిరాడు (రు ) బిర్యానీ, బీరు, ఐదు వందలకు ఓట్లు అమ్ముకుంటారని, ఐదు నిమిషాలు సమయం ఇస్తే ఒక వర్గం వారు పూర్తిగా లేకుండా చేస్తామని, బావమరిది అని ఇంకా ప్రజాస్వామ్యంలో మాట్లాడుకోలేని, ప్రజాస్వామ్య పద్ధతిలో రాయలేని భాషలో మాట్లాడటం ఆందోళన కరమైన విషయం. నాయకుల మాటల్లో, ప్రసంగాలలో ఉద్యోగస్తులను చులకన చేసి మాట్లాడటం, వ్యక్తిగత నిందారోపణలు చేయడం, తమ కార్యకర్తలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారింది. సిద్ధాంతాలు, ఆశయాలు, ఆదర్శాలు ఎప్పుడో గాలికి వదిలేశారు. ప్రజలకు ఉచితంగా అన్ని ఇస్తామని ఆశలు కలిగిస్తున్నారు

అధికార, ప్రతి పక్ష నాయకులు విలేకరుల సమావేశాలలో, ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, పాదయాత్రలు, ఊరేగింపులలో ఇంకా అనేక అభివృద్ధి, ఆందోళన కార్యక్రమాలలో వాడే భాష సభ్యసమాజం తలదించుకునేలా ఉంది. " నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు" అన్న రీతిలో మాట్లాడుతున్నారు.

భారత దేశం సంస్కృతి, సంప్రదాయాలు కలిగిన దేశం మన ప్రజాస్వామ్యంను ప్రపంచం లోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయి. మన దేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో నాయకులు అయినంత మాత్రాన ఏమి మాట్లాడిన నడుస్తుందనే ధోరణితో వ్యవహరిస్తున్నారు. పోలీసులతో, అధికారులతో దురుసుగా మాట్లాడుతున్నారు. పోలీసులు నాయకుల మీద చర్యలు తీసుకోవడానికి జంకుతున్నారు. ధైర్యం చేసి కేసులను నమోదు చేసి దర్యాప్తు కొనసాగించాలనుకుంటే తమ పలుకుబడిని ఉపయోగించి కేసులు నమోదు కాకుండా చూసుకుంటున్నారు. కేసులు నమోదు అయిన కోర్టు ల ద్వారా బెయిల్ మంజూరు చేసుకుంటున్నారు. తర్వత షరా మామూలే.

మన దేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో రాజకీయ నాయకులే కాకుండా శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, మంత్రులు వాడే భాష ఆందోళన కరమైన భాషగా ఉంటుంది. వ్యక్తిగత దూషణ లు, ఒకరిపై ఒకరు అవాకులు, చవాకులు విసరడం, ఆరోపణలు చేసుకోవడం నిత్య కృత్య వ్యవహారం గా మారుతుంది.

విమర్శ ఉండాలి. కాని సద్విమర్శ ఉండాలి. విమర్శలో కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి.

గత కొంత కాలంగా నాయకులు మాట్లాడే భాష, యాస లు భీభత్సకరంగా, భయోత్పతంగా ఉంటున్నాయి. నాయకులు మాట్లాడే పద్ధతి ఈ విధంగా ఉంటే వారి అనుచరులు ఇంకా రెచ్చిపోతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు అంతరాయం కలిగించకుండా నాయకులు మాట్లాడే పద్ధతిని మార్చుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఇండ్ల మీద దాడులు చేయడం, భౌతిక దాడులకు పాల్పడటం ఆందోళన కరమైన విషయం

నాయకుల మీద ఏమైన ఆరోపణలు చేయాలంటే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఉంది, కోర్టులు ఉన్నాయి. తమ ప్రత్యర్థులను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొవాల్సింది. కాని కొంతమంది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటూ భౌతిక దాడులు చేయడం , ఇండ్ల మీదికి వెళ్ళడం ప్రజాస్వామ్య పద్ధతిలో మంచి పద్ధతి కాదు.

నాయకులు అనేవారు ఆదర్శంగా ఉండాలి. అధికారం ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యలను పరిష్కరించాలి. కాని ఇప్పుడు ప్రతి ఒక్కరూ అధికారం లేనిదే మనుగడ లేనట్లు అధికారం కోసం ఎంతకైనా దిగజారుతున్నారు.

అధికార, ప్రతిపక్ష నాయకులు తమ మాటలలో, ప్రసంగాలలో బూతు పురాణాలను తగ్గించాలి. విమర్శ ఉండాలి కాని అది సద్విమర్శ కావాలి. ప్రపంచంలోనే అతి పెద్దదైన మనదేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. నాయకుల తీరు మారాలి. అధికారం కొల్పోయినంత మాత్రాన మానసిక స్థిరత్వంను కొల్పోకుండా తమ సహచరుల మానసిక స్థిరత్వం కొల్పోకుండా ఉదారంగా వ్యవహరించి తమ గొప్పతనాన్ని చాటాలి. ఎన్నికలలో ఎందుకు ఓడిపోయామనే విషయాన్ని ఆత్మ పరిశీలన చేసుకోవాలి. కాని కొంత మంది నాయకులు ప్రజలే ఏదో తప్పు చేశారని, ప్రజలు ఇప్పుడు అనుభవిస్తున్నారని, ప్రజలకు ముందు ముందు తెలుస్తుందని నాయకుల ఓటమిని ప్రజలపై భారం వేస్తున్నారు. తమ తప్పులను తెలుసుకోకుండా, తాము అధికారంలో ఉన్నప్పుడు వ్యవహరించిన తీరును బేరీజు వేసుకోకుండా, ప్రజలకు తాము ఎందుకు దూరమైనామనే ఆత్మవిమర్శ చేసుకోకపోవడం ఆందోళన కరమైన విషయం.


ఉద్యోగ, ఉపాధ్యాయులపై దాడులు:-నాయకులు ఉద్యోగ, ఉపాధ్యాయులపై ఇటీవల దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయి. ఉద్యోగులను అధికార పార్టీ తొత్తులు అనడం, ఉద్యోగులపై దాడులు చేయడం, ఉద్యోగులతో మాట్లాడే పద్ధతి దురుసుగా ఉంటుంది. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులపై దాడి చేయడం తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం లోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులపై దాడిని ఖండిస్తూ ప్రకటనలు చేయడం, నిరసనలు వ్యక్తం చేయడం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులు అసలు ఓటర్లే కాదు అన్నట్లు మాటల తీరు చేష్టల తీరు ఉంటుంది. ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్రులు ఉద్యోగ, ఉపాధ్యాయులతో వ్యతిరేకంగా ప్రవర్తించిన తీరును ఎన్నికలలో ఓట్ల రూపంలో చూపిస్తున్నారు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులతో సన్నిహితంగా ఉండే వారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం వారు లేవనెత్తిన సమస్యలు పరిష్కారం చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులే ప్రభుత్వం అనే భావన కలిగించేవారు. ఇప్పుడు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పట్టించుకోకవడం ఆందోళన కరమైన ఆవేదన కలిగించే విషయం. డి.ఏ లు పెండింగ్ లో ఉన్న పి. ఆర్సీ గడువు ముగిసిన, పదవీ విరమణ చేసిన తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ కమ్యూటేషన్, గ్రాట్యుటీ, జి.పి.ఎఫ్ అమౌంట్, తెలంగాణ స్టేట్ జి.పి.ఎఫ్ అమౌంట్, మెడికల్ రియంబర్స్ మెంట్ బిల్లులు, ఇన్ క్యాస్మేంట్ రు-పాయలు రాకున్నా పట్టించుకోవడం లేదు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ జీతాలను ఆపివేసి రైతులకు రైతుబంధు ఇవ్వాలని అనడం విచిత్రం. అధికారంలో ఉన్నప్పుడు దేనిని పట్టించుకోని నాయకులు అధికారం కొల్పోగానే రైతులపై, గురుకుల పాఠశాలల అద్దెలపై, నిరుద్యోగ సమస్యలపై, ఉద్యోగ అవకాశాలపై మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారు. గతంలో నాయకులు ఏమి చేసిన అడిగే నాథుడే ఉండేవారు కాదు ఇప్పుడు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ఎంతో అభివృద్ధి సాధించింది మీరు మాట్లాడే ప్రతి మాట సామాన్య జనుల దగ్గరకు సైతం వెళుతుంది. నాయకులు మాట్లాడేటప్పుడు ఆచితూచి మాట్లాడాలి. అనేకమంది యువకులు అనేక మంది అభిమాన సంఘాల నాయకులు తమ నాయకులు మాట్లాడే మాటలను శ్రద్ధగా వినడం వీలైతే నాయకులు మాట్లాడే మాటలను అనుసరించడం చేస్తారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రతిపక్ష పార్టీల నాయకులు మాట్లాడే మాటలను ఆదర్శనీయం గా ఆచరణాత్మకంగా ఉండేటట్లు చూసుకోవాలని ప్రజలు, స్వచ్ఛందసంస్థలు కోరుకుంటున్నారు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఫిబ్రవరి 5న మహా కుంభమేళకు ప్రధాని మోడీ..!


, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా .రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, హోంమంత్రి లక్నో: ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్రాజ్లో జరుగుతున్న మహా కుంభమేళకు రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరవుతారని తెలిసింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు ప్రముఖులు ప్రయాగ్రాజ్కు రానున్నారని, దీనితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కూడా ఇక్కడే జరగనుందని యూపీ సీఎం యోగి వివరాలు వెల్లడించారు.
ఈ మేరకు ఫిబ్రవరి 5న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహాకుంభమేళాని సందర్శించే అవకాశం ఉందని సమాచారం. జనవరి 27న జరిగే మహా కుంభమేళలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాగ్రాజ్ని సందర్శిస్తారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా నగరంలో నిర్వహించే పలు ప్రధాన కార్యక్రమాలకు హాజరు కానున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 1న జరిగే కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ కూడా పాల్గొంటారని భావిస్తున్నారు. జనవరి 27న హోంమంత్రి అమిత్ షా తన షెడ్యూల్ ప్రకారం మహాకుంభ్లో పాల్గొంటారు. ఆయన సంగమంలో పవిత్ర స్నానం చేయనున్నారు. గంగపూజ నిర్వహించి అధికారులతో సమావేశం కానున్నారని తెలిసింది. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా మహాకుంభమేళాకు జనం మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్ రాజ్ ప్రాంతంలో జనసమూహ నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరచడపై సీఎం అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సమయంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు.



# కోవిడ్‌లో అనాథ చిన్నారులకు పీఎం కేర్స్ బాసట

● ఏకకాలం రూ.20 లక్షల సాయం.. ● చిన్నారుల సంరక్షణ బాధ్యత తీసుకున్న పిఎం
● తాజాగా సమర్పించిన ఆడిట్ స్టేట్మెంట్లో వెల్లడి ● దేశంలోని 31 రాష్ట్రాల్లోని 558 జిల్లాల అనాథలకు అండ

న్యూఢిల్లీ: మాయదారి కొవిడ్ మహమ్మారి.. ఎన్నో కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఎంతో మంది తల్లిదండ్రులకు కన్నబిడ్డల్ని దూరం చేసి వారికి శోకాన్ని మిగిల్చగా.. ఎంతో మంది చిన్నారులకు వాళ్ల తల్లిదండ్రులను పొట్టనపెట్టుంది. అంతటి విషాద సమయంలో వీధిన పడిన ఎంతోమంది చిన్నారులు.. తల్లి దండ్రుల ఆలనాపాలనలకే కాదు.. కనీస పోషణకు సైతం నోచుకోక అనేక ఇబ్బం దులు పడ్డారు. అలాంటి చిన్నారుల సంరక్షణ బాధ్యతల్ని భుజానికెత్తుకున్న పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్.. ఇప్పటి వరకు 4,543 మంది చిన్నారుల జీవితాల్లో కొత్త వెలుగు లు నింపింది. ఈ విషయాన్ని తాజాగా సమర్పించిన ఆడిట్ స్టేట్మెంట్లో వెల్లడించింది. కొవిడ్ -19 మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో అనాథలైన పిల్లలను ఆదుకునేందుకు 2021లో పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్‌పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రభుత్వ నిధితో సంబంధం లేకుండా.. దాతల సహాయసహకారాలతో నడిచేలా ఏర్పాటు చేశారు. ఈ నిధి ద్వారా తల్లిదండ్రుల్ని కోల్పోయి అనాథలైన చిన్నారులకు అనేక విధాల భరోసా కల్పించాలని సంకల్పించారు. అందులో భాగంగా.. ఇప్పటి వరకు 4,543 మంది చిన్నారుల కోసం రూ.346 కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్రం తెలిపింది. ఈ విషయం.. 2022-2023 ఆడిట్ లో భాగంగా వెల్లడించింది.కొవిడ్ ప్రభావం తీవ్రంగా ఉన్న సమయంలో.. 2021 మే 29న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకాన్ని ప్రారంభించారు. ఇది.. 2020 మార్చి - 2023 మే మధ్య.. తల్లిదండ్రులు, చట్టపరమైన సంరక్షకులు, పెంపుడు తల్లిదండ్రులు వంటి వారిని కోల్పోయిన పిల్లలకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా మొదలైంది. పిల్లలకు కేవలం వసతి కల్పించడమే కాకుండా.. వారికి అన్ని విధాలా అండగా నిలిచేందుకు వివిధ కార్యక్రమాలను ఈ పథకం ద్వారా అమలు చేస్తున్నారు. పిల్లల సమగ్ర సంరక్షణ, నిరంతరం వారికి రక్షణ కల్పించడం, ప్రత్యేక ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడం, వారికి ఉత్తమ విద్యను అందించి శక్తివంతం చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశాలు. అలాగే.. అనాథలైన చిన్నారులకు 23 ఏళ్లు వచ్చేసరికి ఆర్థిక సహాయంతో స్వయం సమృద్ధి సాధించేలా చేయడం దీని లక్ష్యం.
ఉన్నత లక్ష్యాలతో ప్రారంభమైన పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం ద్వారా దేశంలోని 31 రాష్ట్రాల్లోని 558 జిల్లాల నుంచి అనాథలైన చిన్నారులకు మద్దతుగా నిలిచినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ పథకం ప్రయోజనాల్ని అత్యధికంగా.. మహారాష్ట్ర నుంచి 855 మంది చిన్నారులు, ఉత్తరప్రదేశ్- 467, మధ్యప్రదేశ్ %-% 433, తమిళనాడు- 426, ఆంధ్రప్రదేశ్ -351 మంది చిన్నారులు ప్రయోజం పొందారని వివిధ మీడియా వర్గాలు వెల్లడిస్తున్నాయి.
ప్రధాని మోదీ ప్రారంభించిన ఈ పథకం ద్వారా అనాథ పిల్లలకు ఆర్థిక భరోసా కల్పిస్తుండగా.. చిన్నారులు జీవితాల్లో స్థిరపడే వరకు ప్రభుత్వమే సాయంగా నిలువనుంది. ఈ పథకం ద్వారా పిల్లలందరికీ రూ.10 లక్షల ఆర్థిక సహాయం చేస్తున్నారు. అలాగే.. సురక్షితమైన పునరావాసం, వారికి కావాల్సిన వసతులు అందించడం, పాఠశాలల్లో అడ్మిషన్ సహా.. ఉన్నత విద్య చదివే విద్యార్థులకు.. విద్యా రుణాలు అందించనున్నారు. అలాగే.. ప్రతీ చిన్నారికి రూ.5 లక్షల మేర ఆరోగ్య బీమా.. 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు పాఠశాలకు వెళ్లే పిల్లలందరికీ ఏడాదికి రూ.20 వేలు స్కాలర్షిప్ గా అందిస్తున్నారు.




కొవిడ్-19 మహమ్మారి పిల్లలపై గణనీయమైన ప్రభావాన్ని చూపిందని అనేక అధ్యయనాలు తెలుపుతున్నాయి. వాళ్లు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోవడం, వికసించాల్సిన దశలో నాలుగు గోడల మధ్య బంధీలుగా మారిపోవడంతో.. వాళ్లు సాధారణ జీవితాన్ని కోల్పోయారు. అలాగే.. పాఠశాలకు వెళ్లలేక పోవడం, ఎంతో ప్రియమైన వాళ్లను కోల్పోవడంతో తీవ్ర ఒత్తిడి, ఆందోళనలను ఎదుర్కొన్నారు. చాలా మంది చిన్నారులు.. ఇద్దరు తల్లిదండ్రులను సైతం కోల్పోయినట్లు కేంద్రం చెబుతోంది. అలాంటి వారికి.. బాధ్యతగా అండగా ఉండడంతో పాటు 18 ఏళ్ల వరకు నెలవారీ స్టైఫండ్, 23 ఏళ్లు నిండినప్పుడు ఒకేసారి రూ.10 లక్షల సాయం అందించనున్నారు.

# అమెరికా గడ్డపై పుట్టిన పిల్లలకు సహజ పౌరసత్వం రద్దు

● భారతీయులపై భారీ ప్రభావం ● తల్లిదండ్రుల్లో ఒకరికైనా అమెరికా పౌరసత్వం ఉండాల్సిందే
● అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే సంచలన నిర్ణయం

వాషింగ్టన్: డొనాల్డ్ ట్రంప్ అమెరికా 47వ అధ్యక్ష హోదాలో వైట్ హౌస్లోకి అడుగుపెట్టిన తొలిరోజే పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో అత్యంత ముఖ్యమైనది జన్మతః పౌరసత్వంపై వేటు. దాదాపు 100 ఏళ్లగా అనుసరిస్తున్న విధానానికి స్వస్తి పలికింది. ఈ నిర్ణయం ప్రభావం అమెరికాలో ఉంటున్న ఎంతోమంది భారతీయులపై పడనుంది.
అక్రమంగా అమెరికాలో ఉంటున్న వారితో పాటు విద్యార్థుల, టూరిస్టు, తాత్కాలిక వర్క్ వీసాలపై దేశంలో ఉంటున్న వారికి జన్మించే పిల్లలకు ఇక అమెరికా పౌరసత్వం లభించదు. ఈ తరహా పౌరసత్వం ప్రపంచంలో ఏ దేశం కూడా ఇవ్వడం లేదని, తాము కూడా ఇచ్చేది లేదని ట్రంప్ స్పష్టం చేశారు. తల్లిదండ్రుల్లో కనీసం ఒకరికైనా అమెరికా పౌరసత్వం, శాశ్వత నివాసం, గ్రీన్ కార్డ్, అమెరికా మిలిటరీ సభ్యత్వం ఇలా ఏదైనా ఒక గుర్తింపు ఉంటేనే వారి పిల్లలకు జన్మతః దేశ పౌరసత్వం ఇస్తామని తేల్చి చెప్పారు. ఈమేరకు నిబంధనలతో 'ప్రొటెక్టింగ్ ది మీనింగ్ అండ్ వ్యాల్యూ ఆఫ్ అమెరికన్ సిటిజెన్షిప్' శీర్షికన సంచలన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ను ట్రంప్ జారీ చేశారు.
అయితే అమెరికా మాత్రమే ఇలాంటి పౌరసత్వం అందిస్తోందని ట్రంప్ తప్పుగా



వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 దేశాలు ఈ విధానంలోనే పౌరసత్వాన్ని అందజేస్తున్నాయి. అమెరికాలో అంతర్యుద్ధం తర్వాత 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ శరణార్థుల పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది.

**'చట్టబద్ధంగా అమలు అసాధ్యం' :** ఈ ఆర్డర్ 30 రోజుల తర్వాతి నుంచి అమల్లోకి రానుంది. మీరు జారీ చేసిన ఆర్డర్ను కోర్టు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించే ఛాన్స్ ఉందా ?" అని ఒక విలేకరు ట్రంప్ను ప్రశ్నించారు. 'అలా జరగొచ్చు. అయితే మా దగ్గర మంచి ఆధారాలు ఉన్నాయి. అమెరికా ప్రజలు కొన్ని దశాబ్దాలుగా దీన్ని చేయాలని కోరుతున్నారు. అందుకే ఈ ఆర్డర్ జారీ చేశాం' అని ట్రంప్ సమాధానం ఇచ్చారు. మరోవైపు ఈ ఆర్డర్ న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అంటున్నారు. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణ కారణంగా ఈ ఉత్తర్వును చట్టబద్ధంగా అమలు చేయడం సాధ్యం కాదని వాదిస్తున్నారు.

**అమెరికాలోని భారతీయులపై ప్రభావం ఎంత ? :** 2024 నాటికి అమెరికాలో దాదాపు 54 లక్షల మంది భారతీయులు ఉన్నారు. వీరు ఆ దేశ జనాభాలో 1.47 శాతానికి సమానం. అమెరికా జనాభాలో 34 శాతం మంది వలసదారులే. వీరు జనాభాలో దాదాపు మూడింట రెండు వంతుల మందికి సమానం. అమెరికా ప్రభుత్వం విదేశీ వలసదారుల విషయంలో ఏదైనా విధానపరమైన వివాదాస్పద నిర్ణయం తీసుకుంటే, దాని ప్రభావంతో దేశంలోని 34 శాతం మందిపై ప్రతికూలంగా పడుతుంది. అందుకే అమెరికా రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉండి, విదేశీ వలసదారులను ఇబ్బందిపెట్టేలా ఉన్న ఆదేశాలను అక్కడి న్యాయస్థానాలు వ్యతిరేకించే అవకాశం ఉంటుంది.

## డబ్ల్యూ హెచ్‌వో నుంచి వైదొలిగిన అమెరికా

### తమ పూర్తి మద్దతు ఉంటుందని చైనా ప్రకటన



బీజింగ్: ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించిన నేపథ్యంలో చైనా కీలక ప్రకటన చేసింది. యూఎస్ఏ వైదొలిగినా డబ్ల్యూహెచ్వోకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత అనూహ్య నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అందులో ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలగడం కూడా ఉంది. కొవిడ్ వ్యాప్తి సమయంలో ఈ సంస్థ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినందుకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.
ఈ నేపథ్యంలో చైనా స్పందించింది. డబ్ల్యూహెచ్వోకు తమ మద్దతు కొనసాగుతుందని ప్రకటించింది. " ప్రపంచ ఆరోగ్య సంస్థను మరింత బలోపేతం చేయాలి తప్ప.. బలహీన పరచకూడదు" అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి జియాకున్ పేర్కొన్నారు. డబ్ల్యూహెచ్వో కార్యకలాపాలకు చైనా సహకారం ఉంటుందన్నారు. ఆరోగ్యకర ప్రపంచం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు.

# అమెరికాతో తాలిబన్ ప్రభుత్వం డీల్

## ఖైదీల మార్పిడి కి ఒప్పందం

ఇస్లామాబాద్: అమెరికాకు , తాలిబన్ల కు మధ్య ఖైదీల మార్పిడి ఒప్పందం కుదిరినట్లు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. అమెరికాలో ఖైదీగా ఉన్న అఫ్గాన్ ఫైటర్ ఖాన్ మహమ్మద్ ను విడిపించుకోవడానికి తమ వద్దనున్న అమెరికా ఖైదీలను విడుదల చేస్తామని తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. రెండు దశాబ్దాల క్రితం అరెస్టయిన అఫ్గాన్ ఫైటర్ ఖాన్ మహమ్మద్ ప్రస్తుతం కాలిఫోర్నియాలోని జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు.
ఖాన్ మహమ్మద్ను తమకు అప్పగిస్తే.. తమ వద్దనున్న ఇద్దరు అమెరికా ఖైదీలను విడుదల చేస్తామని విదేశాంగ శాఖ పేర్కొంది. యూఎస్తో తాము జరిపిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ సమస్య పరిష్కారమైందని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు. ఖతార్ మధ్యవర్తిత్వంతో ఈ మార్పిడి ఒప్పందం కుదిరిందని.. ఇరుదేశాల మధ్య సంబంధాలు సాధారణ స్థితికి రావడానికి ఈ చర్యలు ఎంతగానో దోహదం చేశాయన్నారు.
ఈనేపథ్యంలో అమెరికా ఖైదీలలో ఒకరైన ర్యాన్ కార్బెట్ కుటుంబం మీడియాతో మాట్లాడుతూ.. ర్యాన్ దూరమైన ఈ 894 రోజులు తమ జీవితంలో అత్యంత సవాలుతో కూడుకున్నవని అన్నారు. 2022లో తాము విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో తాలిబన్లు ఆయనను కిడ్నాప్ చేశారని తెలిపారు. ఇన్నాళ్లకు తిరిగి



ర్యాన్ను తమకు అప్పగిస్తున్నందుకు అమెరికా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా తమ వారిని విడిపించుకునేందుకు తాలిబన్ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పలుమార్లు తెలిపారు. ఇటీవల బాధితుల కుటుంబసభ్యులతో కూడా ఆయన ఫోన్లో మాట్లాడుతూ తాలిబన్ల చెరలో ఉన్న తమ వారి విడుదలకు చేస్తున్న ప్రయత్నాలు చివరిదశకు వచ్చాయని అన్నారు.

# "బీఫ్ తినడం సరైనది అయితే, గోమూత్రం ఎందుకు కాదు"..

## బీజేపీ నేత తమిళిసై సంచలన వ్యాఖ్యలు..

చెన్నై : తమిళనాడు బీజేపీ నేత, మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఒక వర్గం గొడ్డు మాంసం తింటామని చెబుతోంది, అది వారి హక్కు. మరో వర్గం తమ వ్యాధులను నయం చేయడానికి గోమూత్రం ఉపయోగిస్తారు. దీనిపై ఎందు కు వ్యాఖ్యానిస్తున్నారు..? " అని ఆమె ప్రశ్నిం చారు. "తన తండ్రి జ్వరానికి గోమూత్రంతో చికిత్స చేస్తున్నా నని ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ వి కామకోటి వ్యాఖ్యా నించారు". ఆయన వ్యాఖ్యలకు తమిళిసై మద్దతుగా నిలిచారు.కామకోటిఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఒక సన్యాని తన తండ్రి తీవ్ర జ్వరానికి గోమూత్రాన్ని మందుగా ఉపయోగించాని అన్నారు. గోమూత్రం తాగి న 15 నిమిషాల్లోనే జ్వరం తగ్గిందని చెప్పారు. గోమూత్రంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ



బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయని కడు పు చికాకు కలిగించే వ్యాధి చికిత్సకు సహాయ పడు తుందని ఆయన అన్నారు. దీనిపై కొందరు విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ ఎంపీ కార్తి చిదంబరం ఈ వ్యాఖ్యలను తోసిపుచ్చారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ఇలా సూడో సైన్స్ను ప్రచారం చేయడం అభ్యంతరకరం అని అన్నారు. డీఎంకే నేత ఎలంగోవన్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. వ్యాధుల్ని తగ్గించడానికి గోమూత్రం తాగమని ఎవరు చెప్పారని ప్రశ్నించారు. ప్రధాని మోడీ ఐఐటీకి బదులుగా కామకోటిని ఎయిమ్స్కి బదిలీ చేయాలని ఎలంగోవన్ అన్నారు. తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై కామకోటికి మద్దతు తెలిపారు. డీఎంకే, ఇతర పార్టీలు దీనిని రాజకీయం చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు.

## మెగా ర్యాలీలతో హొరెత్తనున్న ఢిల్లీ



న్యూఢిల్లీ: గెలుపే లక్ష్యంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పావులు కదుపుతున్న భారతీయ జనతా పార్టీ భారీ ర్యాలీలకు సిద్ధమవుతోంది. ప్రచారానికి మరో రెండు వారాలు మాత్రమే మిగిలి ఉండటంతో హేమాహేమీలు ప్రచారరంగంలోకి దిగుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్షా, రాజ్నాథ్ సింగ్, జేపీ నడ్డా, మనోహర్ లాల్ ఖట్టార్, నితిన్ గడ్కరి తదితత ప్రముఖులు సుడిగాలి ప్రచారం సాగించనున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ఢిల్లీలో ప్రచారాన్ని తారాస్థాయికి తీసుకెళ్లనున్నారు. యోగి అదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి, హిమంత బిస్వా శర్మ తదితరులు ప్రచారంలోకి దిగుతున్నారు.
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జనవరి చివరి వారంలో మూడు నుంచి నాలుగు ర్యాలీల్లో పాల్గొంటారు. పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకునేందుకు జనవరి 23 నుంచి వరుస ర్యాలీల్లో యోగి ఆదిత్యనాథ్ దిగుతున్నారు. కిరారి, ఔటర్ ఢిల్లీ, కేశవ్ పూరమ్, వాయవ్య ఢిల్లీ, షహదర, కరోల్ బాగ్, నజఫ్గఢ్, మెహ్రౌలి, సౌత్ ఢిలలీ, మయూర్ విహార్ సహా పలు ప్రాంతాల్లో 14 ర్యాలీల్లో ఆయన పాల్గొంటారు. పూర్వాంచల్ ప్రముఖ నేతలైన రవి కిషన్, మనోజ్ తివారి, సమ్రాట్ చౌదరి, గిరిరాజ్ సింగ్ సైతం 23న పలు ర్యాలీల్లో పాల్గొంటారు. పూర్వాంచల్ ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీ బైక్ ర్యాలీలు కూడా నిర్వహించనుంది.
బీజేపీ ఇప్పటికే 2,500 చిన్న చిన్న సమావేశాలు, డ్రాయింగ్ రూమ్ సమావేశాలు నిర్వహించింది. మకర సంక్రాతి రోజున 50 బైఠక్లు (మీటింగ్స్) నిర్వహించింది. బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే కలిగే ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి ఆ పార్టీ తీసుకువెళ్తోంది. పూర్వాంచల్ ఓట్లర్లు దాదాపు 50 శాతం మంది ఢిల్లీలో ఉన్నట్టు అంచనా వేస్తున్న కమలనాథులు ప్రధానంగా ఆ ఓట్లపై దృష్టిసారిస్తున్నారు. పూర్వాంచల్ నుంచి వచ్చి మురికివాడల్లో ఉంటున్న ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. కాగా, ప్రధానమంత్రి మోదీ మంగళవారంనాడు 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంతో ఆన్లైన్లో బీజేపీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్

## 20 మంది మావోయిస్టులు మృతి

### మృతుల్లో అలిపిరి ఘటన సూత్రధారి చలపతి

గరియబంద్ : ఛత్తీస్గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్కౌంటర్ జరిగింది. గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతాబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. జనవరి 19 రాత్రి నుంచి ఇరువర్గాల మధ్య పలుమార్లు ఎన్కౌంటర్ చోటుచేసుకుందని పోలీసులు వెల్లడించారు.
మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో ఛత్తీస్గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో జరిగిన ఎన్కౌంటర్లో నిన్న ఇద్దరు మావోయిస్టులు మృతి చెందగా.. తర్వాత కూడా కొనసాగుతోన్న ఆపరేషన్లో మరో 18మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే భారీస్థాయిలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంకా ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇందులో వెయ్యి మంది వరకు భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు తెలుస్తోంది.




ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యులు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై గతంలో అలిపిరిలో జరిగిన దాడి కేసులో చలపతి కీలక సూత్రధారి. చిత్తూరు జిల్లావాసి అయిన అతడిపై రూ.కోటి రివార్డు ఉంది.

# నక్సల్స్ లేని భారత్ మా లక్ష్యం

## నక్సలిజం కొన ఊపిరితో ఉంది - అణచివేసే దిశగా కీలక అడుగు

### ఎన్ కౌంటర్ కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందన



న్యూఢిల్లీ : ఛత్తీస్గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. దీనిపై తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్స్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందన్నారు. "ఇది నక్సలిజానికి గట్టి ఎదురు దెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్ లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉంది. సీఆర్పీఎఫ్, ఒడిశా, ఛత్తీస్గఢ్కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్లో భాగమయ్యాయి" అని అమిత్ షా స్పందించారు. ఛత్తీస్గఢ్-ఒడిశా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో జనవరి 19 రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ జరుగుతోంది. పలుమార్లు జరిగిన ఎన్కౌంటర్లలో ఇప్పటివరకు 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.

# పేపర్ లీక్ యువత హక్కులను హరించడమే

## భాజపా పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకులు

### కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపణలు



దిల్లీ: భాజపాపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. భాజపా పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు నమోదవుతున్నాయన్నారు. పేపర్ లీక్లను యువత హక్కులను కాలరాసే ఆయుధంగా కాషాయ పార్టీ మార్చుకుందని ఆరోపించారు."భాజపా పాలిత రాష్ట్రాల్లో నిత్యం ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. నిరసనలు చేపట్టిన బీపీఎస్సీ అభ్యర్థులపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. అభ్యర్థులను కలిసినప్పుడు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. పేపర్ లీక్ అయితే.. కచ్చితంగా అది సోషల్ మీడియాలో వైరల్గా మారుతుంది. ప్రస్తుతం అభ్యర్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు దాడికి యత్నించారు. బాధితులపై కేసులు పెట్టారు" అని రాహుల్ గాంధీ తన యూట్యూబ్ ఛానెల్లో వీడియో పోస్టు పెట్టారు.
"28 పరీక్షా కేంద్రాల్లో రిగ్గింగ్ జరిగినా ప్రభుత్వం ఇంకా అంగీకరించేందుకు సిద్ధంగా లేదు. ఇది కేవలం బిహార్కు సంబంధించిన సమస్య కాదు. యావత్ దేశానికి చెందిన సమస్య. అభ్యర్థుల నిరసనల అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతాం" అని హామీ ఇచ్చారు. కాగా.. గతేడాది డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ట్రంప్ తో భారత్ కు సవాళ్లు తప్పవా?

న్యూఢిల్లీ 'అమెరికా ఫస్ట్' నినాదంతో మరోసారి అగ్రరాజ్యం పీఠాన్ని అధిరోహించారు డొనాల్డ్ ట్రంప్. అధికారం చేపట్టగానే అక్రమ వలసదారులను తిరిగి ఇంటికి పంపిస్తానని పేర్కొన్న ఆయన.. జన్మతః పౌరసత్వం రద్దు చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై సంతకం చేశారు. ఈ నిర్ణయాల కారణంగా అమెరికాలో నివసిస్తున్న భారతీయులపై ప్రభావం ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. అంతేకాదు పొరుగు దేశాలైన మెక్సికో, కెనడా నుంచి వచ్చే దిగుమతులపై ఫిబ్రవరి 1 నుంచి 25 శాతం సుంకం విధిస్తామని ప్రకటించారు. ఇతర దేశాలపై టారిఫ్ల గురించి ప్రస్తావించనప్పటికీ.. భారత్పైనా నూరు శాతం సుంకాలు విధిస్తానని గతంలో హెచ్చరించడం గమనార్హం.

# డోజ్ నుండి వివేక్ రామస్వామి నిష్క్రమణ



ట్రంప్ బాధ్యతలు చేపట్టిన కొన్ని గంటల్లోనే ఆయన ట్రంప్ కార్యవర్గం నుంచి వైదొలగినట్లు ఎక్స్ వేదికగా ప్రకటించారు.ఇటీవల జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం వివేక్ రామస్వామి పోటీ చేసిన విషయం తెలిసిందే. అయితే, చివరికి ఆయన రేసు నుంచి తప్పుకున్నారు. అనంతరం ట్రంప్ గెలుపు కోసం అతను తీవ్రంగా శ్రమించారు. ఈ నేపథ్యంలో, తన గెలుపులో కీలక పాత్ర పోషించిన వివేక్ రామస్వామితో పాటు ఎలాన్ మస్క్కు కూడా ట్రంప్ తన కార్యవర్గంలో కీలక పదవులు కట్టబెట్టారు.
అలాగే, తన కార్యవర్గంలో కీలకమైన డోజ్ - డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ శాఖ బాధ్యతలనువారిద్దరికీ అప్పగించినట్లు ట్రంప్ ప్రకటించారు.మెరుగైన పాలన కోసం, ప్రభుత్వంలో వృథా ఖర్చులు తగ్గించే లక్ష్యంతో ఈ శాఖకు రామస్వామి, మస్క్ నేతృ త్వం వహించేందుకు పథకాలు సిద్ధం చేశారు.అయితే, ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన గంటల వ్యవధిలోనే రామస్వామి చేసిన ఈ అనూహ్య నిర్ణయం పట్ల ఆసక్తి వ్యక్తమవుతోంది.రామస్వామి నిర్ణయం వెనుక ఒక ప్రత్యేక కారణం ఉందని తెలుస్తోంది.ఒహైయో గవర్నర్ పోటీలో పాల్గొనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒహైయో గవర్నర్ ఎన్నికలు వచ్చే ఏడాది నవంబరులో జరగనున్నాయి.

# దశ తిరిగింది ..

## దండలు అమ్మే తేనెకళ్ల సుందరికి సినిమా ఆఫర్.



ప్రయాగ్: గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన ఓ అమ్మాయి ఫోటోస్, వీడియోస్ చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే.కాటుక పెట్టిన తేనె కళ్లు.. డస్కీ స్కీన్.. అందమైన చిరునవ్వు.. చూడగానే కట్టిపడేసే అందంతో మహాకుంభమేళాకు వచ్చిన ప్రజలను మంత్రముగ్ధులను చేసింది. దీంతో ఆ అమ్మాయి ఓవర్ నైట్ సెన్సేషన్ అయిపోయింది.ప్రపంచంలో ఏమూల ఏం జరిగినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరలవుతున్న సంగతి తెలిసిందే. అంతేకాదు ఎంతోమందికి జీవితాన్ని ఇచ్చింది. ముఖ్యంగా నటనపై ఆసక్తి ఉండి సినీరంగంలోకి రావాలనుకునేవారికి ఎంతో ఉపయోగపడింది.ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఓ అమ్మాయి ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవుతున్నాయి. కాటు దిద్దిన అందమైన తేనె కళ్లు.. డస్కీ స్కీన్, సింపుల్ హెయిర్ స్టైల్ తో మహా కుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్ అవుతుంది. ప్రస్తుతం ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న కుంభమేళాలో దండలు అమ్ముకుంటున్న ఆ అమ్మాయి అందానికి ఫిదా అయిన కొందరు.. వెంటనే తన ఫోటోస్ నెట్టింట షేర్ చేయడంతో చాలా ఫేమస్ అయిపోయింది. ఆ అమ్మాయి పేరు మోనాలిసా. మధ్యప్రదేశ్ ఇండోర్ కు చెందిన ఆ అమ్మాయి కుంభమేళాలో దండలు అమ్ముకోవడానికి తన కుటుంబంతో కలిసి వచ్చింది. ఆమె తేనెకళ్లు.. చూడచక్కని రూపం చూసి ఫిదా అయిన కొందరు ఆ అమ్మాయి ఫోటోస్, వీడియోస్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో చాలా పాపులర్ అయ్యింది.చిన్నప్పటి నుంచి దండలు అమ్ముతూ తన తల్లిదండ్రులకు సాయం చేస్తుంది. ఈ క్రమంలోనే కుంభమేళాలో తన కుటుంబంతో కలిసి దండలు విక్రయిస్తున్న ఆ అమ్మాయి నెట్టింట పాపులర్ కావడంతో ఇప్పుడు ఆమెకు బాలీవుడ్ ఇండస్ట్రీలో సినిమా ఛాన్స్ ఇచ్చారట. డైరెక్టర్ సనోజ్ మిశ్రా త్వరలోనే ఆ అమ్మాయిని కలవనున్నారని టాక్.సనోజ్ మిశ్రా మాట్లాడుతూ.. మోనాలిసా రూపం.. ఆమె అమాయకత్వాన్ని చూసి తాను ఫిదా అయ్యాయని.. తనకు డైరీ ఆఫ్ మణిపూర్ చిత్రంలో ఛాన్స్ ఇవ్వాలనుకుం టున్నట్లు తెలిపారు. ఈ సినిమా కోసం ఇలాంటి అమ్మాయినే వెతుకుతున్నానని.. ఇందులో రైతు కూతురి పాత్ర కోసం మోనాలిసా సెట్ అవుతుందని.. త్వరలోనే ప్రయాగ్ రాజ్ వెళ్లి ఆమెను కలవనున్నట్లు తెలిపారు. మోనాలిసాకు యాక్టింగ్ నేర్పిస్తామని అన్నారు.

# రాముని విగ్రహం ధ్వంసం కేసులో సాక్షికి వైసిపి సహకారం

● మాజీ మంత్రి బొత్స వ్యాఖ్యలు అవగాహన రాహిత్యం
● హెూం మంత్రి వంగలపూడి అనిత

విజయనగరం: మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు సంస్కృతి, సంప్రదాయాల విలువలు తెలియవని హెూం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, శాసనసభ్యులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. వైసీపీ నేతల మాదిరిగా సంక్రాంతికి తాము క్యాసినో ఆడించలేదు. అశ్లీలతకు తావివ్వలేదని చెప్పారు. సంక్రాంతి సంబరాల నిర్వహణపై ఒక్క గొడవ జరగలేదని... ఒక్క ఫిర్యాదు కూడా అందలేదని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పలు మంత్రి పదవుల్లో కొనసాగిన బొత్సకు ముద్దాయికి, సాక్షికి తేడా తెలియకపోవటం బాధాకరమని చెప్పారు. రామతీర్థంలోని రాముని విగ్రహ ధ్వంసం కేసులో సాక్షిగా ఉన్న వ్యక్తికి సహకరిస్తే బొత్స వ్యాఖ్యల్లో వారి అవగాహన రాహిత్యం బయటపడిందని విమర్శించారు. కోటి సభ్యత్వాల స్ఫూర్తితో టీడీపీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. టీడీపీకి బలం, బలగం కార్యకర్తలేనని హెూంమంత్రి అనిత పేర్కొన్నారు.

**రాష్ట్ర పురోగతికే చంద్రబాబు భేటీలు...**

పల్నాడు జిల్లా: కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని తెలుగుదేశం చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మైనస్ డిగ్రీల చలిలో సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనే ఇందుకు నిదర్శనమని అన్నారు. గత పాలకులు పెట్టుబడుల ఆకర్షణకు స్వస్తి చెప్పి, చలి వేస్తోందని ఇళ్లలో పడుకున్నారని విమర్శించారు. చంద్రబాబు వయస్సుని, వాతావరణాన్ని లెక్కచేయక రాష్ట్ర పురోగతి కోసం ఎంతో పాటుపడుతున్నారని చెప్పారు. అధికారులు బాధ్యతా యుతంగా పనిచేస్తేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమన్నారు.





## భావనపాడులో పెట్రో కెమికల్ హబ్ ఏర్పాటుకు

# పెట్టుబడులు పెట్టండి

● ఎపిలో సోలార్ సెల్ తయారు ప్లాంటు ఏర్పాటును పరిశీలించండి
● లక్ష్మీ మిట్టల్ ను కోరిన రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్

దావోస్: అన్నివిధాల అనుకూలతలు కలిగిన భావనపాడును పెట్రోకెమికల్ హబ్‌గా మార్చడానికి మిట్టల్ గ్రూప్ పెట్టుబడులు పెట్టాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. దావోస్ లోని బెల్వేడార్ లో మిట్టల్ గ్రూప్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... పెట్రోకెమికల్స్ అన్వేషణకు భావనపాడు వ్యూహాత్మక ప్రాంతం. ప్రణాళికాబద్ధమైన 83.3 సామర్థ్యం గల పోర్టు, వైజాగ్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ కొలువై ఉండటం, స్థిరమైన మౌలిక సదుపాయాలు, బలమైన ప్రభుత్వం మద్దతు పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు అనుకూలతలుగా ఉంటాయి. భావనపాడు-మూలపేట ప్రాంతం తయారీ, లాజిస్టిక్స్ సౌకర్యాలను నెలకొల్పడానికి, పెట్రోకెమికల్స్, గ్రీన్ ఎనర్జీలో నూతన ఆవిష్కరణలకు అసమానమైన అవకాశాలు కలిగి ఉంది. హెచ్ పిసిఎల్ %-% మిట్టల్ సంయుక్త భాగస్వామ్య సంస్థ మిట్టల్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యాన రూ.3,500 కోట్లతో భారత్ లో ఏర్పాటు చేయాలని భావిస్తున్న 2 సామర్థ్యం గల సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను ఎపిలో ఏర్పాటు చేయండి. ఈ ప్రాజెక్ట్ ను ఏపీలో ఏర్పాటుచేసేందుకు ఎపిఈడిబి అధికారులతో కలసి సైట్ ను సందర్శించండి. 2వేలమందికి ఉపాధి అవకాశాలు లభించే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎపి ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

ఈ సందర్భంగా లక్ష్మీ మిట్టల్ మాట్లాడుతూ... ఆర్సెలర్ మిట్టల్, జపాన్ కు చెందిన నిప్పాన్ స్టీల్ జెవి సంయుక్తంగా 17.8 మిలియన్ టన్నుల కెపాసిటీతో గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయడానికి ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించాం. ఇండియా పేరుతో జాయింట్ వెంచర్ అనకాపల్లి జిల్లా సమీపంలో 2 దశల్లో 1.4 లక్షల కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తుంది. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఇందుకు సంబంధించి ఎపి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ 26-11-2024న %+ూ% విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు లక్ష్మీమిట్టల్ కు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. మిట్టల్ మాట్లాడుతూ.... గ్రీన్‌కో వారి హైడ్రో పంప్ స్టోరేజ్ ప్రాజెక్టును ఉపయోగించి 975 మెగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ఆర్సెలార్ మిట్టల్ భారతదేశంలోని గ్రీన్‌కో గ్రూప్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది. ఈ ప్రాజెక్టు అనకాపల్లిలో ఇండియా కొత్తగా ఏర్పాటుచేసే స్టీ ల్ ప్లాంట్ కు 250 నిరంతరాయ పునరుత్పాదక విద్యుత్ ను సరఫరా చేస్తుంది. దీనివల్ల ప్రతిఏటా కార్బన్ ఉద్గారాలను 1.5 మిలియన్ టన్నులు తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు.

సుస్థిరమైన, పునరుత్పాదక ఇంధన కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాధాన్యతను మరింతగా ముందుకు తీసుకువెళ్లేందుకు, ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ఏర్పాటు చేయనున్న 1 గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్ట్ కోసం గ్రీన్ తన పెట్టుబడిని దృఢపరిచిందని మిట్టల్ తెలిపారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని అన్నారు. ఈ భేటీలో లక్ష్మీమిట్టల్ కుమార్ ఆదిత్య మిట్టల్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టిజి భరత్, ఎపి ఈడిబి సిఇఒ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.

# కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం

● తెలంగాణకు 71 శాతం వాటా ఇవ్వాలి: రాహుల్ బొజ్జ
● 50:50 నిష్పత్తిని అంగీకరించబోమన్న ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు
● హైదరాబాద్‌లోని జలసౌధలో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన సమావేశం
● ఇరు రాష్ట్రాల వాదనలు విన్న కమిషన్




హైదరాబాద్: కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం ముగిసింది. హైదరాబాద్‌లోని జలసౌధలో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, తెలంగాణ ఈఎన్సీ అనిల్ కుమార్, ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇంజినీర్లు, ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఏపీ, తెలంగాణ మధ్య నీటి వాటా, బోర్డు నిర్వహణపై భేటీలో చర్చించారు. టెలిమెట్రిక్ స్టేషన్ల ఏర్పాటుపై ఇరు రాష్ట్రాల అభ్యంతరాలపై సమావేశంలో చర్చకు వచ్చింది. భేటీ అనంతరం తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ మాట్లాడారు. "కృష్ణా జలాల్లో 66:34 నిష్పత్తిపై నిరసన తెలిపాం. రాష్ట్రంలో కృష్ణా పరివాహక ప్రాంతం 71 శాతం ఉంది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71 శాతం వాటా ఇవ్వాలి. 71 శాతం ఖరారు చేసే వరకు చెరి సగం వాటా ఇవ్వాలి. ప్రస్తుతం 66:34 నిష్పత్తి ప్రకారం కొనసాగిస్తామని బోర్డు చైర్మన్ తెలిపారు. పరిస్థితులను బట్టి వాటా పెంచే ప్రయత్నం చేస్తామని ఛైర్మన్ చెప్పారు. జలాల మళ్లింపు విషయాన్ని సమావేశంలో ప్రస్తావించాం. 11 ప్రాంతాల్లో టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరాం. టెలిమెట్రీల ఏర్పాటుపై వారంలో స్పందిస్తామని ఏపీ ఈఎన్సీ తెలిపారు" అని రాహుల్ బొజ్జ తెలిపారు. తెలంగాణ ఈఎన్సీ అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. సాగర్ నుంచి సీఆర్‌పీఎఫ్ బలగాలు ఉపసంహరించుకోవాలని కోరినట్లు చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతుల అంశాన్ని ప్రస్తావించామన్నారు. డ్యామ్ స్లూయిజ్‌కు మరమ్మతులు చేయిస్తామని బోర్డు ఛైర్మన్ చెప్పినట్లు తెలిపారు. ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. "తెలంగాణ అడిగిన 50:50 నిష్పత్తిని అంగీకరించబోమని బోర్డుకు చెప్పాం. 66:34 నిష్పత్తి ప్రకారమే కొనసాగించాలని కోరాం. అదే నిష్పత్తి కొనసాగిస్తూ రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని బోర్డు ఛైర్మన్ చెప్పారు. కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ఏపీకి తరలించాలని కోరాం. టెలిమెట్రీ ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదిత వివరాలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తాం. శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థతో మోడల్ స్టడీస్ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మోడల్ స్టడీస్ ఫలితాలు వచ్చేవరకు వచ్చే సీజన్‌కు అవసరమయ్యే అత్యవసర మరమ్మతులు చేపడతాం" అని వెంకటేశ్వరరావు తెలిపారు.

## అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి స్వంత ఇల్లు అందించడమే

# చంద్రబాబు ఆశయం

● మార్చిలో లక్ష ఇళ్ళు పూర్తిచేసి, లబ్ధిదారులకు గృహప్రవేశాలకు ఇళ్ల తాళాలు అందిస్తాం
● ఎన్టీఆర్ గృహ లేఔట్‌లలో మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి
● రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రానున్న 5 సంవత్సరాలలో రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతీ పేదవానికి ఇల్లు అందించాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని, మార్చి లో లక్ష గృహల నిర్మాణాలను పూర్తిచేసి, లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపడతారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏలూరు మండలం పోణంగిలో ఎన్టీఆర్ గృహ లేఔట్ ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, గృహ నిర్మాణ అధికారులతులతో కలిసి మంత్రి పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుగుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, త్రాగునీరు, డ్రైనేజి సౌకర్యాలు కల్పించాలని కోరారు.

ఈ సందర్భంగా లేఔట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన ప్రతీ నిరుపేదకు స్వంత గృహం అందించాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మార్చ్ లోగా రాష్ట్రంలో లక్ష గృహాల నిర్మాణాలను పూర్తి చేసి, లబ్ధిదారులకు తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టనున్నారన్నారు. పోణంగి లేఔట్‌లో 7035 గృహాలకు గాను, 5667 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంజూరు చేయడం జరిగిందని, 875 ప్రారంభించారన్నారు. ఎన్టీఆర్ గృహ లేఔట్ లలో మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలనీ, లబ్ధిదారులు గృహప్రవేశాలకు అనుగుణంగా గృహాలు సిద్ధం చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. లేఔట్‌లో పనుల నిమిత్తం ఇసుక కొరత లేకుండా వారం రోజుల్లో లేఔట్‌లో స్టాక్ పాయింట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. 80 శాతానికిపైగా నిర్మాణపనులు పూర్తయిన గృహాలను పూర్తిచేయడంలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోణంగి లేఔట్ లో మార్చ్ నాటికి రెండు వేల గృహాలు సిద్ధంచేయాలని మంత్రి గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.

లేఔట్లలోని గృహాలకు విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజి పనులను కాంట్రాక్టర్లు నిర్దేశించిన సమయంలో పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తికావడంతో అధికారుల పర్యవేక్షణ లోపం ఉంటె సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని మంత్రి హెచ్చరించారు. విద్యుత్ సమస్యలు కూడా పరిష్కరిస్తామన్నారు.ఏలూరు నియోజకవర్గంలో సుమారు 25 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని పట్టుదలతో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కృషి చేస్తున్నారన్నారు. ఇళ్ల నిర్మాణానికి డ్వాక్రా మహిళలకు ఇచ్చే రుణాన్ని 35 వేల రూపాయల నుండి లక్ష రూపాయలకు పెంచే అంశాన్ని, అదే విధంగా ఎస్.సి., ఎస్టీలకు గృహ నిర్మాణానికి 50 వేలు, 75 వేల రూపాయలు అదనంగా అందించే విషయాన్నీ ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నారన్నారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు 2026, డిసెంబర్ నాటికి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని, లేనియెడల గృహ మంజూరు రద్దు చేయడం జరుగుతుందన్నారు. కావున లబ్ధిదారులు తమ గృహాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం పేదలకు గృహాల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను పట్టాలెక్కించి త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నదని, ఎన్టీఆర్ గృహ లేఔట్లలో మౌలిక సదుపాయాలు వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, తహసీల్దార్ శేషగిరిరావు, స్థానిక కార్పొరేటర్లు ప్రభృతులు పాల్గొన్నారు.

**కొమడవోలు లేఔట్‌ను పరిశీలించిన మంత్రి పార్థసారథి...**

అనంతరం కొమడవోలులోని ఎన్టీఆర్ గృహ లేఔట్ ను మంత్రి పార్థసారథి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ లేఔట్‌లో విద్యుత్, మంచినీరు, డ్రైనేజి లు ఏర్పాటు చేయాలనీ కోరారు. లేఔట్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తమ లేఔట్ లో గృహ నిర్మాణ మెటీరియల్‌ను కొందరు దుండగులు దొంగతనాలు చేస్తున్నారని ఫిర్యాదు చేయగా, కొమడవోలు ఎన్టీఆర్ గృహ కాలనీలో దొంగతనాలు నివారించడానికి పోలీస్ పెట్రోలింగ్ చేయాలనీ మంత్రి ఆదేశించారు. కొమడవోలు లేఔట్ లో మార్చ్ నాటికి 1500 గృహాలు పూర్తి చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు.

# జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం శుభవార్త

● ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీగా జనసేన ● జనసేనకు గాజు గ్లాసు గుర్తు రిజర్వ్ చేసిన ఈసీ ● ఈ మేరకు పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్‌కు ఈసీ లేఖ

న్యూఢిల్లీ : జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం శుభవార్త చెప్పింది.. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీగా మారి పోయింది జనసేన.. అంతే కాదు.. జనసేనకు గాజు గ్లాసు గుర్తు రిజర్వ్ చేసింది ఎన్నికల సంఘం.. జనసేన పార్టీని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చింది కేంద్ర ఎన్నికల సంఘం. జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది. ఈ మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు లేఖ పంపించింది కేంద్ర ఎన్నికల సంఘం.. కాగా, 2024 సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సృష్టించిన విషయం విదితమే.. జనసేన పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలతో పాటు 2 లోక్‌సభ స్థానాల్లో తిరుగులేని విజయాలని అందుకుంది.. ఈ క్రమంలో జనసేన గుర్తింపు పొందిన పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును సైతం రిజర్వ్ చేసుకుంది..

గాజు గ్లాసు గుర్తుకే మన ఓటు
VOTE FOR GLASS

# తలసేమియాపై అవగాహన

● విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ తమన్ మ్యూజికల్ నైట్ ● ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు - పవన్ కల్యాణ్ ● మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి




విజయవాడ : తలసేమియా బాధితులకు అండగా నిలిచే లక్ష్యంతో విజయవాడ వేదికగా యుఫోరియా మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్టు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు తమన్, ట్రస్ట్ సీఈఓ రాజేంద్ర పాల్గొన్నారు. ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం లో ఈ కన్సర్ట్ ని నిర్వహించనున్నారు. తమన్ ఆధ్వర్యంలో ప్రముఖ డ్రమ్స్ ప్లేయర్ శివమణి సహా దాదాపు 50 మంది కళాకారులు యుఫోరియాలో ఆడిపాడి ఆకట్టుకోనున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు లక్ష మంది పాల్గొంటారని అంచనా. బుక్ మై షో లో టికెట్స్ అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా పేర్కొన్న నారా భువనేశ్వరి, ఈ షో ద్వారా వచ్చిన డబ్బుని తలసేమియా కేంద్రాల ఏర్పాటుకు వినియోగిస్తామన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా వస్తారని పేర్కొన్న భువనేశ్వరి, చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి ప్రముఖులు కూడా కుటుంబ సమేతంగా టికెట్స్ బుక్ చేసుకుని తలసేమియా బాధితులకు అండగా నిలవాలని కోరారు.

## మే ఒనుంచి 9వ తేదీ వరకూ గ్రూప్ వన్ మెయిన్ పరీక్షలు

● నిరుద్యోగులకు ఎపిపిఎస్సి గుడ్ న్యూస్

అమరావతిః ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షల తేదీలను పరకటించింది. మే వ తేదీ నుంచి 9వ తేదీ వరకూ గ్రూప్ వన్ మెయిన్ పరీక్షలు జరుగుతాయని ఏపీపీఎస్సీ ప్రకటించింది. మెయిన్ ప్రశ్నాపత్రాలను ట్యాబలలో ఇవ్వాలని ఏపీపీఎస్సీ నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. మే నెలలో... గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షల కోసం అభ్యర్థులు దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్నారు. వారి ఎదురు చూపులకు ఏపీపీఎస్సీ గుడ్ న్యూస్ చెప్పింది. ఇంకా మూడు నెలల సమయం ఉండటంతో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షకు ప్రిపేర్ అవ్వడానికి కూడా తగిన సమయం అభ్యర్థులకు ఇచ్చినట్లయింది.

# జనన, మరణ ధ్రువపత్రాలు

● ఏపీ ప్రభుత్వం సంచలనం ● గతం మాదిరిగా కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేదు.
● వాట్సాప్ గవర్నెన్స్ త్వరలో ప్రారంభం

GOVERNMENT OF ANDHRA PRADESH
సత్యమేవ జయతే

అమరావతి: ఏపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇక నుంచి పౌర సేవలు, ధ్రువపత్రాల జారీని మరింత సులభతరం చేయనుంది. ఆ దిశగా అడుగులు వేస్తోంది. వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించేందుకు నిర్ణయించింది. తెనాలిలో వాట్సాప్ ద్వారా జనన, మరణ ధ్రువపత్రాలు అందించనుంది. అక్కడ లోటుపాట్లను గుర్తించి.. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని భావిస్తోంది. ఈ విధానం అమల్లోకి వస్తే.. క్షణాల్లో జనన మరణ ధ్రువపత్రాలు పొందవచ్చు. సాధారణంగా జనన మరణ ధ్రువపత్రాలు పొందాలంటే గతంలో పెద్ద సాహసమనే చెప్పాలి. ఒక్కోసారి ఆ ధ్రువపత్రాలు పొందాలంటే భారీగా సమర్పించుకోవాల్సి ఉండేది. అందుకే ప్రభుత్వం ప్రజా ప్రయోజనార్థం జనన మరణ ధ్రువపత్రాల జారీని వాట్సాప్ ద్వారా చేపట్టాలని నిర్ణయించింది. **తెనాలిలో ప్రయోగాత్మకంగా :** గుంటూరు జిల్లా తెనాలిలో ప్రయోగాత్మకంగా ఈ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్కడ అమలు చేయడం ద్వారా.. మిగతా ప్రాంతాలకు విస్తరించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా తెలుస్తోంది. దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ సమీక్ష కూడా చేశారు.

డేటా ఇంటిగ్రేషన్ సహా సాంకేతిక సవాలను సైతం అధిగమిస్తామని చెప్పారు. పౌర సేవలను మరింత సులభంగా అందించాలనే ఉద్దేశంతోనే ఈ వాట్సాప్ గవర్నెన్స్ సదుపాయాన్ని తెస్తున్నట్లు విజయానంద్ తెలిపారు. వాట్సాప్ ద్వారా జనన మరణ ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. తెనాలిలో పైలట్ ప్రాజెక్టులో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కార మార్గం చూపాలన్నారు.

**ఆ శాఖల సమన్వయంతో:** అయితే జనన మరణ ధ్రువపత్రాలు( జారీ చాలా సులువు. కానీ ఓ నాలుగు శాఖలు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుంది. రెవెన్యూ, పంచాయితీ రాజ్, పురపాలక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్ టి జి ఎస్ అధికారులు సమన్వయంతో వ్యవహరించాల్సి ఉంటుంది. కాగా ఈ పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకుగాను ఏపీ ప్రభుత్వం మెటాతో ఒప్పందం చేసుకుంది. కొద్ది రోజుల కిందట ఢిల్లీలో మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఒప్పందం కూడా జరిగింది. తొలి విడతగా 150 పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు తగ్గట్టుగానే ఏర్పాట్లు చేస్తోంది. **పారదర్శకత కోసమే :** పారదర్శకమైన, సులభతరమైన పౌర సేవలు అందించేందుకే ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించింది.

ఇప్పటికే రకరకాల ప్రభుత్వ సేవల్లో యంత్రాంగం నిమగ్నమై ఉంటుంది. అన్ని వివరాలతో కూడిన దరఖాస్తులు వచ్చిన వెంటనే జనన మరణ ధ్రువపత్రాలు జారీ చేసే వీలుగా అన్ని ఏర్పాట్లు చేసింది ప్రభుత్వం. గుంటూరు జిల్లా తెనాలిలో ప్రయోగాత్మకంగా ఈ జారీ ప్రక్రియను చేపట్టనుంది. సక్సెస్ అయిన తరువాత రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఏకకాలంలో అమలు చేసేందుకు సిద్ధపడుతోంది.

# గీత కులాలకు మరో 335 మద్యం దుకాణాల కేటాయింపు

## ఏపి సర్కార్ కీలక నిర్ణయం

● ఆయా కుల ఆర్థిక స్వావలంబన అందించడమే లక్ష్యం
● లైసెన్సుల కేటాయింపులో పారదర్శకత, సమానత్వం
● గీత కులాల సాధికారతకు ఉపయుక్తమన్న అధికారులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024-26 మద్యం పాలసీలో భాగంగా గీత కులాలకు 335 మద్యం దుకాణాలను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేటాయింపు సామాజిక న్యాయం, సమానత్వం, మరియు గీత కులాల సాధికారతను ప్రోత్సహించడంలో కీలకభూమిక పోషిస్తుంది. గీత కులాలు ఆంధ్రప్రదేశ్‌లో తాటి తాగు సంప్రదాయ వృత్తిని కొనసాగించే సమూహాలు. వీరిని వివిధ ప్రాంతాల్లో యాట గౌడ్, ఎడిగ, గౌడ (గమల), కలాలీ, శ్రీసయన (సెగిడి), మరియు సెట్టిబలిజా అనే పేర్లతో పిలుస్తారు. ఈమేరకు విడుదల చేసిన నోటిఫికేషన్ లోప్రధాన అంశాలు

1. 10% అదనపు దుకాణాల కేటాయింపు: గీత కులాలకు 10% అదనపు మద్యం దుకాణాలను కేటాయించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం లక్ష్యం.
2. జనాభా ఆధారంగా పంపిణీ: 2016 స్మార్ట్ పల్స్ సర్వే ఆధారంగా జిల్లా వారీగా గీత కులాల జనాభా నిష్పత్తి ప్రకారం దుకాణాల కేటాయింపు జరుగుతుంది.
3. షెడ్యూల్ ప్రాంతాలు: షెడ్యూల్ ప్రాంతాల్లో గీత కులాలకు మద్యం దుకాణాల కేటాయింపు ఉండదు.
4. ఒక్క వ్యక్తికి ఒక లైసెన్స్: లాభాలు ఎక్కువ మందికి అందేలా, ఒక్క వ్యక్తికి ఒక లైసెన్స్ మాత్రమే ఇచ్చే విధానం అమలు చేస్తారు.
5. తగ్గించిన లైసెన్స్ ఫీజు: గీత కులాల దుకాణాల వార్షిక లైసెన్స్ ఫీజు సాధారణ దుకాణాల ఫీజుతో పోలిస్తే 50% తక్కువగా ఉంటుంది.

**దరఖాస్తు విధానం:** దరఖాస్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, లేదా హైబ్రిడ్ విధానంలో స్వీకరిస్తారు.

దరఖాస్తుదారులు తమ కుల ధృవీకరణ పత్రం మరియు స్వస్థల ధృవీకరణ పత్రం అందించాలి. ఎంపిక ప్రక్రియ డ్రా విధానంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. లైసెన్స్ కాలపరిమితి ఈ దుకాణాల లైసెన్స్ గడువు 30 సెప్టెంబర్ 2026 వరకు మాత్రమే ఉంటుంది. ఈ నిర్ణయం గీత కులాలకు ఆర్థిక స్వావలంబనను అందించడంలో కీలకంగా నిలుస్తుంది. లైసెన్సుల కేటాయింపులో పారదర్శకత, సమానత్వాన్ని పాటిస్తూ, గీత కులాల సాధికారతకు బాటలు వేస్తుంది. తాజా నోటిఫికేషన్ తో గీత కులాలు సామాజికంగా, ఆర్థికంగా ముందుకు దూసుకెళ్లేందుకు సహకారం అందుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, నిషేధం మరియు ఎక్సైజ్ శాఖ ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేస్తుంది.

# కర్బన ఉద్గారాల నియంత్రణకు 'క్లీన్ ఎనర్జీ' ఏకైక పరిష్కారం

● స్వనీతి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ లో ఏపీ మంత్రి నారా లోకేశ్



దావోస్: ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన ఏపీ మంత్రి నారా లోకేశ్ వరుస సమావేశాల్లో పాల్గొంటున్నారు. డబ్ల్యూఈఎఫ్ వేదికగా స్వనీతి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. 'పర్యావరణ పరిరక్షణ - వాతావరణ ఉద్యమ భవిష్యత్' అంశంపై సమావేశంలో చర్చించారు. పోర్చుగల్ ప్రధాని, జోర్డాన్ క్వీన్, యునెస్కో సైంటిస్ట్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "సంప్రదాయేతర ఇంధన రంగంలో పెట్టుబడుల ఆకర్షణకు ప్రయత్నాలు చేస్తున్నాం. కర్బన ఉద్గారాల నియంత్రణకు క్లీన్ ఎనర్జీ ఏకైక పరిష్కారం. సుస్థిర శక్తి వనరుల్లో ప్రపంచ అగ్రగామి కావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీ గణనీయమైన ప్రగతి సాధించింది. భారత ప్రభుత్వం ఇటీవల ఏపీలో నాలుగు సోలార్ పార్కులు ప్రకటించింది. హరిత, ఇంధన పర్యావరణ వ్యవస్థ స్థాపనే ఏపీ లక్ష్యం. ఇందుకోసం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ప్రకటించాం. పునరుత్పాదక శక్తి రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ఈ విధానాన్ని తీసుకొచ్చాం. తద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజీ పవర్ ప్రాజెక్టుల కోసం 29 ప్రాంతాలు గుర్తించాం. ప్రపంచంలోనే అతిపెద్ద ఐఆర్ఈఎస్‌పీ ప్రాజెక్టు ఏపీలో ఉంది. 2030 నాటికి 18 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా పెట్టుకున్నాం. పునరుత్పాదక రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాం" అని లోకేశ్ తెలిపారు.

**సిస్కో వైస్ ప్రెసిడెంట్‌తో లోకేశ్ భేటీ..**

బహుళజాతి ఐటీ సంస్థ సిస్కో వైస్ ప్రెసిడెంట్ ఫ్రాన్సిస్‌తో లోకేష్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో సిస్కో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పరిసరాల్లో అనువైన స్థలంతో పాటు ప్రతిభ కలిగిన ఐటీ వృత్తి నిపుణులు అందుబాటులో ఉన్నారని చెప్పారు. అమెరికాలోని భారతీయ ఐటీ వర్క్‌ఫోర్స్‌లో 25 శాతానికి పైగా తెలుగువారే ఉన్నారన్నారు.

ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో నైపుణ్యాభివృద్ధి ద్వారా డీప్-టెక్ హబ్‌గా ఏపీని మార్చడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. అన్ని విధాలుగా అనుకూలతలు కలిగిన ఏపీలో కంపెనీ తయారీ నెట్‌వర్క్‌ను విస్తరించాలని కోరారు. ఏఐ, నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీలో అత్యంత నైపుణ్యం కలిగిన ఐటీ వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని ఫ్రాన్సిస్‌ను కోరారు. లోకేశ్ విజ్ఞప్తిపై ఫ్రాన్సిస్ సానుకూలంగా స్పందించారు. ఏపీ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలపై కంపెనీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**ఫిలిప్ మోరిస్ సౌత్ ఈస్ట్ ఆసియా వైస్‌ఛైర్‌పర్సన్‌తో సమావేశం..**

ఫిలిప్ మోరిస్ సౌత్ ఈస్ట్ ఆసియా వైస్‌ఛైర్‌పర్సన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో స్మోక్ ఫ్రీ సిగరెట్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఏపీలోని గుంటూరు అనువుగా ఉంటుందన్నారు. పొగాకు బోర్డు, రైతుల సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఏపీ ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఫిలిప్ మోరిస్ సంస్థ తెలిపింది.


# అగ్రరాజ్యంలో పెరుగుతున్న గన్ కల్చర్



## మాస్ షూటింగ్స్ కు కేరాఫ్ గా మారిన అగ్రరాజ్యం.. - ఏక్షణాన ఏ తుపాకీ పేలనుందోనని నిత్యం భయం భయం

**అమెరికా అంటే భూతల స్వర్గం అంటారు. సకల సౌకర్యాలకు, అవకాశాలకు కేంద్రం అంటారు. అమెరికాలో స్థిరపడాలని ఎందరో కలలు కంటారు. అలాంటి అమెరికాను ఎప్పట్నుంచో గన్ కల్చర్ పట్టి పీడిస్తోంది. అభివృద్ధిలో అగ్రరాజ్యం..పెత్తనంలో పెద్దన్న..అలాంటి అమెరికాలోని ప్రజలు ఇప్పుడు నిత్యం భయపడుతూ బతుకుతున్నారు. అందుకు కారణం గన్ కల్చర్ పెరగడమే.. మాస్ షూటింగ్స్ కేరాఫ్ అడ్రస్గా మారిపోయిన అగ్రరాజ్యం.. ఈ విష సంస్కృతి నుంచి బయటపడలేక పోతోంది. కాల్పులు జరిగిన ప్రతిసారి అమెరికాలో గన్ కల్చర్ పై చర్చ జరుగుతుంటుంది. తాజాగా ట్రంప్ మరోమారు అధ్యక్షపీఠం అధిరోహించిన సమయంలో కూడా తుపాకీ మోతలు మోటుతున్నాయి. మరిన్ని వివరాలలోకి వెళితే...**

దాదాపు 50 ఏళ్ళ కిందట అమెరికా అధ్యక్షుడు లిండన్ బైన్స్ జాన్సన్ "అమెరికాలో నేరాల వల్ల మరణిస్తున్న వారిలో ఎక్కువ మరణాలు తుపాకుల వల్లే సంభవిస్తున్నాయి. మన దేశంలో పెరుగుతున్న ఆయుధ సంస్కృతే దీనికి ప్రధాన కారణం" అన్నారు. అమెరికాలోని గన్ కల్చర్ ఈనాటిది కాదు.. 1775 నుంచి వీటి వా డ క ం మొదలైంది. అప్పట్లో ఆఫ్రికన్ అమెరికన్లను బానిసలుగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో తుపాకులు వాడడం మొదలుపెట్టారు. 1776లో ఇంగ్లాండ్ తో పోరాటం చేసి స్వాతంత్ర్యం సంపాదించుకున్న అమెరికా ఆ తరువాత అమెరికన్లు తమ భద్రత కోసం గన్స్ తో తిరిగేవారు. అయితే అప్పటి నుంచి ఈ కల్చర్ కొనసాగుతోంది.




ఆ సమయంలో, అమెరికాలో దాదాపు 9 కోట్ల తు-పాకులు ఉన్నాయి. కానీ నేడు, 50 సంవత్సరాల తరువాత, అక్కడ అంతకన్నా ఎక్కువ తుపాకులు ఉన్నాయి, అలాగే మరణించిన వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. రెండు దశాబ్దాల్లో అగ్రరాజ్యంలో 20 కోట్ల గన్స్ అమ్ముడు పోయినట్లు తెలుస్తోంది. 2019 ఏప్రిల్ నుంచి 2011 మధ్య అమెరికాలో 7.5 మిలియన్ల మంది మొదటిసారిగా తుపాకులను కొనుగోలు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇలా కొనుగోలు చేసిన వారిలో పిల్లలు కూడా ఉన్నారు. అయి-ంతే1968 నుంచి 2017 మధ్య అమెరికాలో గన్ ను వాడడం వల్ల 15 లక్షల మంది మ-రణించారు. యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) ప్రకారం 2020లో గన్ ను పేల్చడం వల్ల 45 వేల మంది మరణించారు. అయితే ఇందులో హత్యలు, ఆత్మహత్యలు ఉన్నాయి. వీటిలో ఆత్మహత్యలు 24,300 ఉన్నట్లు సమాచారం. ఆత్మహత్య చేసుకోవాలనుకున్నవారు అమెరికాలో ఎక్కువగా గన్ వాడడం గమనార్హం.

### 'వ్యక్తిగత భద్రత' పేరు చెప్పి

అంతేకాకుండా ప్రతి ఒక్కరూ గన్స్ ను 'వ్యక్తిగత భద్రత' అనే పేరు చెప్పికొనుగోలు చేస్తున్నారు. కొందరు భద్రత కోసం తుపాకులు కొనుగోలు చేస్తుండగా.. మరికొందరు ప్రెస్టెజీ కోసం వాడుతున్నారు. ఇలా ప్రతి ఒక్కరి దగ్గర ఏదో ఒక గన్ ఉంటుంది. అమెరికా రాజ్యాంగం ప్రకారం ఆయుధాలను హక్కుగా భావిస్తారు. కొందమంది దీనిని వ్యతిరేకించినా వ్యక్తిగత భద్రత కోసం ఎక్కువ మంది సపోర్టు చేస్తున్నారు. 2020లో అమెరికాలో నిర్వహించిన 'గన్ కల్చర్ నియంత్రణ కోసం చట్టాలను కఠినతరం చేయడం అవసరమా..?'అనే సర్వేలో 52 శాతం మాత్రమే మద్దతు ఇచ్చారు. మిగతావారిలో 35 శాతం మంది చట్టాల్లో మార్పు చేయాల్సిన అవసరం లేదన్నారు. దీనిని భట్టి అమెరికాలో గన్ ప్రాముఖ్యత ఏంటో తెలుస్తుంది. అమెరికాలో అకారణంగా కాల్చి చంపే ఘటనలు తరచూ జరుగుతూనే ఉంటాయి. అయితే టీనేజర్లు కాల్పులకు పాల్పడటం వంటి అరుదైన ఘటనలు జరిగినపుడు మాత్రమే అక్కడి సమాజం, పాలకులు తీవ్రంగా స్పందిస్తారు. తుపాకీ సంస్కృతిని తీవ్రంగా విమర్శిస్తారు. తరువాత మళ్లీ పాత కథే. నిజానికి అమెరికా సంస్కృతిలో తుపాకులు అంతర్భాగం. బ్రిటన్ వలసరాజ్యంగా ఉన్న రోజుల నుంచే అమెరికా ప్రజలు ఆత్మరక్షణకు తుపాకులు చేతపట్టారు. తుపాకుల వ్యాపారంలో బ్రిటిష్ కంపెనీలు విపరీతంగా ఆర్జించాయి. ఇక అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలోనే రెండో రాజ్యాంగ సవరణ ద్వారా పౌరులు తుపాకులు కలిగివుండే స్వేచ్ఛనిచ్చింది. ఇప్పుడు అమెరికాలో మూడవ వంతు వయోజనులు వ్యక్తిగత తుపాకీ కలిగివున్నారు.

### తుపాకులను ఎందుకు నియంత్రించడం లేదు?

అమెరికాకు ఇది రాజకీయ సమస్య అని చెప్పవచ్చు. ఈ చర్చలో ఒక వైపు ఆయుధాలపై నిషేధం గురించి మాట్లాడేవాళ్లు, మరోవైపు అమెరికా రాజ్యాంగం కల్పించిన ఆయుధాలు ధరించే హక్కును కాపాడటం గురించి మాట్లాడేవాళ్లు ఉన్నారు. తుపాకుల నియంత్రణ కోసం చట్టాలను కఠినతరం చేయడం అవసరమా అనే అంశంపై 2020లో అమెరికాలో నిర్వహించిన ఒక సర్వేలో – కేవలం 52% మంది మాత్రమే దీనికి మద్దతు ఇవ్వగా, ప్రస్తుత చట్టాలలో ఎటువంటి మార్పు అవసరం లేదని 35% మంది అభిప్రాయపడ్డారు. 11% మంది ప్రజలు అమలులో ఉన్న చట్టాలను మరింత సులభతరం చేయాలని కోరారు.

> **తుపాకి ఉంటేనే భద్రత?**
>
> తుపాకి ఉంటేనే భద్రత ఉందని ఆ దేశ ప్రజలు అనుకోవడమే. గన్ కల్చర్తో ఇంత విధ్వంసం జరుగుతోందని తెలిసినా ప్రజలు ఆయుధాన్ని దగ్గర ఉంచుకోవాలన్న ఆలోచన మానుకోవడం లేదు. తుపాకి సంస్కృతి విషయంలో కఠిన నిబంధనలుండాలని 52శాతం ప్రజలు కోరుకుంటుండగా, 35శాతం ప్రజలు ప్రస్తుత పరిస్థితే కొనసాగాలనుకుంటున్నారు. డెమోక్రట్లు 91శాతం కఠిన నిబంధనలుండాలంటున్నపటికీ వాటికి మద్దతిస్తున్న రిపబ్లికన్ల సంఖ్య 24శాతంగానే ఉంది. ఫలితంగా ఎలాంటి చట్టాలూ రూపొందించుకోవడం లేదు. ఇంత నీచసంస్కృతి ఏ దేశంలోనూ లేదని వ్యాఖ్యానించడానికి కారణమిదే.

### రోజుకు 53 మంది

%అమెరికాలో గన్కల్చర్ పెట్రేగిపోతోంది. అమెరికాలో గన్ కల్చర్ విస్తరించడానికి మరో ప్రధాన కారణం అక్కడ జాతీయ రైఫిల్ అసోసియేషన్ అత్యంత బలంగా ఉండడమే. ఈ అసోసియేషన్ లాబీయింగ్తో కాంగ్రెస్ సభ్యులను ప్రభావితం చేస్తూ కఠిన నిబంధనలు రూపొందించకుండా జాగ్రత్త పడుతోంది. రోజుకు 53 మంది%ొ %.అమెరికా తుపాకి సంస్కృతి బలితీసుకుంటున్న అమాయకుల సంఖ్య ఇది. అగ్రరాజ్యంలో జరిగే హత్యల్లో 79శాతం గన్లు ఉపయోగించి జరుగుతున్నవే. ఈ సంస్కృతి అమెరికాలో ఈ ఏడాదో, గత సంవత్సరమో లేదంటే ఈ పదేళ్ల కాలంలోనో పెరగలేదు. ఐదు దశాబ్దాలపై నుంచి అమెరికాలో గన్ కల్చర్ అదుపుతప్పింది. చిన్న పిల్లలు బొమ్మ తుపాకీలు కొనుక్కున్నంత తేలిగ్గా అక్కడ గన్లు దొరుకుతాయి. అభివృద్ధి చెందిన దేశమంటే ప్రతి ఒక్కరి చేతిలో ఆయుధముండడమన్న భావన అక్కడ పాలకులది. గన్ ఉండడం స్టేటస్ సింబల్గా భావించే మనస్తత్వం ఆ దేశ ప్రజలది. వీటన్నింటి ఫలితమే దేశంలో ప్రతీరోజూ ఎక్కడో చోట జరిగే విచ్చలవిడి కాల్పులు. ఇందులో మర్డర్తో పాటు సూసైడ్లూ ఉన్నాయి. ఓ ఆసక్తికర విషయం ఏంటంటే.. అమెరికాలో తుపాకులను వాడుతున్నవారిలో రిపబ్లికన్లే ఎక్కువ మందట. అందుకే గన్ కంట్రోల్ చట్టాలకు సెనేట్లో రిపబ్లికన్ పార్టీ అడ్డుతగులుతుంటుంది. గన్ కల్చర్కు రిపబ్లికన్ పార్టీ బహిరంగంగానే మద్దతు తెలుపుతుంది.

### తుపాకీల షాపింగ్




అమెరికాలో ఇలాంటి దుర్ఘటనలు ఇదే తొలిసారి కాదు. ఇంతకు ముందు కూడా ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయి. అయినా గన్ కల్చర్ను అడ్డుకునే దిశగా అమెరికా ప్రభుత్వం పెద్దగా చర్యలు తీసుకోవడం లేదు. దీని వెనుక పెద్ద లాబీ ఉందని వార్తలు వస్తుంటాయి. అమెరికా ప్రభుత్వాన్ని అక్కడి ఆయుధ వ్యాపారులు శాసిస్తుంటారని, అగ్రరాజ్యంలోని గన్ కల్చర్ను రూపు మాపడం ఎవరికీ సాధ్యం కాదని అంటుంటారు. అమెరికాలోని చాలా షాపింగ్ మాల్స్లో ఈ తుపాకీలు దొరుకుతాయి . బట్టలు కొన్నంత సులభంగా తుపాకీలను కూడా అక్కడి పౌరులు కొనుక్కోవచ్చు. ఓ నివేదిక ప్రకారం అమెరికాలో నివసిస్తున్న పౌరుల సంఖ్యను మించి తుపాకీలు చలామణిలో ఉన్నాయి. అమెరికాలోని ప్రతి 100 మంది పౌరులకు 120 తుపాకీలు అందుబాటులో ఉన్నాయి.

### లక్ష కోట్ల రూపాయల తుపాకుల వ్యాపారం

అమెరికాలో 63 వేల మంది ప్రభుత్వ అనుమతి పొందిన ఆయుధ వ్యాపారులున్నారు. వీరు ఏటా దాదాపు లక్ష కోట్ల కోట్ల రూపాయల విలువైన తుపాకులు అమ్ముతున్నారు. దీనికి తోడు చట్ట విరుద్ధంగా మరో పదివేల కోట్ల అక్రమ వ్యాపారం జరుగుతుంది. కనుక, అంత ఆదాయం ఉన్న ఈ వ్యాపారాన్ని ఎవరు మాత్రం వదులుకుంటారు. అందుకే అమెరికాలో గన్ కల్చర్ మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతోంది.




### తెలుగోళ్ల ప్రాణాల మీదకి

గన్కల్చర్%ొ% తెలుగోళ్ల ప్రాణాల మీదికొస్తోంది. చదువుకోడానికెళ్లిన మనోళ్లు చావును కొనితెచ్చుకుంటున్న పరిస్థితి నెలకొంటోంది. నల్లదొంగలు తెగబడి తెలుగు విద్యార్థుల్ని బలితీసుకుంటున్నారు. చేతికో తుపాకీ చొప్పున అక్కడ చెలరేగిపోతున్న గన్ కల్చర్ ఎన్నారైల బతుకుల్ని శాసిస్తోంది. తాజాగా ఓ తెలుగు స్టూడెంట్ బతుకు ఇలాగే తెల్లారిపోయింది. అందుకే%ొ% ఇక్కడ నల్లదొంగలున్నారు జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాయి ప్రవాస సంఘాలు. పెద్ద చదువులు, ఖరీదైన కొలువుల కోసం అమెరికా ఫ్లైటెక్కుతున్న వారి ఆశలు ఆవిరైపోతున్నాయి. అక్కడున్న వైట్స్ మీదే కాదు%ొ % బైటి దేశస్థుల్ని కూడా వదిలిపెట్టడం లేదు బ్లాక్స్. పెచ్చుమీరిపోతున్న తుపాకీ సంస్కృతికి తెలుగు విద్యార్థులు బలైపోతున్నారు. . విచ్చలవిడిగా పెరిగిన తుపాకుల వినియోగంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు అమెరికన్లు. ఆర్థిక మాంద్యం ముంచుకొస్తోందన్న వార్తలతో అగ్రరాజ్యంలో ఇటువంటి అఘాయిత్యాలు ఇంకా పెరిగే ప్రమాదముంది. అందుకే%ొ% అక్కడున్న తెలుగు విద్యార్థులు, ఉద్యోగులు అలర్ట్గా ఉండాలని హెచ్చరిస్తున్నాయి ఎన్నారై సంఘాలు.



సూర్య స్పోర్ట్స్

సూర్య
హైదరాబాద్
బుధవారం
22 జనవరి 2025



## 'పంతం' నెగ్గించుకున్న లక్నో ఫ్రాంచైజీ..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో 2022లో ఎంట్రీ ఇచ్చింది లక్నో సూపర్ జెయింట్స్. టీమ్ ఇండియా బ్యాట్స్ మన్ కేఎల్ రాహుల్ సారథ్యంలో 2024 వరకు మంచి ప్రదర్శనే చేసింది. నిరుడు ముఖ్యంగా 150 కిలోమీటర్ల వేగంతో బంతులేసే సూపర్ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ జోష్ తో లక్నో సంచలనం రేపింది. మూడు సీజన్లలోనూ 50 శాతం అంతకుమించి విజయాలను నమోదు చేసింది లక్నో. కెప్టెన్ మారక తప్పలేదు నిరుటి సీజన్ వరకు లక్నో కెప్టెన్ గా ఉన్న కేఎల్ రాహుల్.. మంచిగానే నడిపించాడు. కానీ, ఫ్రాంచైజీ ఓనర్ సంజీవ్ గోయెంకాతో ఓ సందర్భంలో వాదన ఏర్పడింది. వ్యాపారి అయిన సంజీవ్ గోయెంకా ఆలోచనలు ఏమిటనేది అప్పుడే అర్థమైంది. దీంతో కేఎల్ ఈ సీజన్ లో మెగా వేలానికి వచ్చాడు. రూ.14 కోట్లకు అతడికి ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది. %ూాశ్రీంశీ =ఘు౧% – ఏపీలో మరో స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్ ల భాగ్యం..? ఇక అంతా శుభమంగళమే.. మరి కెప్టెన్ ఎవరు? రాహుల్ తప్పుకోవడంతో లక్నో సూపర్ జెయింట్స్ కు కెప్టెన్ అవసరం పడింది. ఓ దశలో నికొలస్ పూర్ వంటి విదేశీ ఆటగాళ్లకు కెప్టెన్సీ అప్పగిస్తారనే కథనాలు వచ్చాయి. కానీ, చివరకు స్వదేశీ–యుడినే నమ్ముకుంది. నవంబరులో జరిగిన మెగా వేలంలో రూ.27 కోట్ల రికార్డు ధర ఇచ్చి కొనుక్కున్న టీమ్ ఇండియా వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ రిషభ్ పంత్ పగ్గాలు అప్పగించింది. సరిగ్గా మరొక్క రెండు నెలల్లో ఐపీఎల్ 18 సీజన్ మొదలవనుండగా కెప్టెన్ ను ప్రకటించేసింది లక్నో. కోల్ కతాలో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు సంజీవ్ గోయెంకా ప్రకటన చేశాడు. అతడితో పాటు పంత్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాడు. 2021, 2022, 2024 సీజన్లలో పంత్ ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ గా వ్యవహరించాడు. 2023లో మాత్రం రోడ్డు ప్రమాదం కారణంగా దూరమయ్యాడు. ఇప్పుడు లక్నోకు పగ్గాలు చేపట్టనున్నాడు. కొసమెరుపు: మొత్తానికి కేఎల్ రాహుల్ తో గొడవపడిన సంజీవ్ గోయెంకా.. పంతం నెగ్గింది.

## టీమ్ ఇండియా జెర్సీపై పాకిస్తాన్ పేరా?

### నో ఛాన్స్ అంటోన్న బిసిసిఐ



2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన జెర్సీపై పాకిస్తాన్ పేరు ముద్రించడంపై వివాదం చెలరేగింది. బీసీసీఐ దీనిని తిరస్కరించగా, పీసిబీ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. భారత జట్టు పాకిస్తాన్లో ఆడటానికి నిరాకరించడంతో ఈ వివాదం మరింత ఎగసిపోయింది. ఈ వివాదం భవిష్యత్తులో మరింత తీవ్రత చెందవచ్చని భావిస్తున్నారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం టీమ్ ఇండియా జెర్సీలపై "పాకిస్తాన్" అనే ఆతిథ్య దేశం పేరును ముద్రించడం గురించి ఇటీవల జరిగిన వివాదం క్రికెట్ ప్రపంచాన్ని గందరగోళం కలిగించింది. ఈ వివాదం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసిబీ), బీసీసీఐ మధ్య తీవ్రమైన ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి.

, దీని పట్ల పిసిబీ అధికారి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ వివాదంలో, పిసిబీ అధికారి "బీసీసీఐ క్రికెట్లో రాజకీయాలను తీసుకువస్తోంది" అని ఆరోపించారు, ఇది ఆటకు మంచిది కాదని చెప్పారు. ఈ సందర్భంగా పిసిబీ బీసీసీఐపై తీవ్ర విమర్శలు చేసింది, ముఖ్యంగా భారత జట్టు తమ కెప్టెన్ రోహిత్ శర్మను పాకిస్తాన్లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభ వేడుకలకు పంపడంలో నిరాకరించడంతో ఈ వివాదం మరింత తీవ్రమైంది. ఇందులో, పిసిబీ అధికారి చెప్పినట్లుగా, "వారు పాకిస్తాన్కు వెళ్లడానికి నిరాకరించారు. వారు తమ కెప్టెన్ను పాకిస్తాన్కి ప్రారంభ వేడుకలకు పంపడం ఇష్టం లేదు, ఇప్పుడు వారు చేయని నివేదికలు ఉన్నాయి. తమ జెర్సీపై ఆతిథ్య దేశం అయిన పాకి స్తాన్ పేరును ముద్రించకూడదని మేము విశ్వసిస్తున్నాము" అని పేర్కొనడం వివాదాన్ని మరింత చర్చించడానికి దారి తీసింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025, పాకిస్తాన్లో జరిగే మొదటి %×జజ% ఈవెంట్లలో ఒకటిగా గుర్తించబడింది, కానీ భద్రతా కారణాలతో భారత్ పాకిస్తాన్లో ఆడటానికి నిరాకరించింది. అందువల్ల, భారత జట్టు తమ అన్ని మ్యాచ్లను దుబాయ్లో ఆడేందుకు నిర్ణయించుకుంది. ఈ "హైబ్రిడ్ మోడల్" ని పీసిబీ–ఐసీసీ ఆమోదించినప్పటికీ, జెర్సీపై పాకిస్తాన్ పేరు ఉండాలా వద్దా అన్న అంశం వివాదంగా మారింది.

భారత జట్టు, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం 20 ఫిబ్రవరి నుండి తమ ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఈ టోర్నమెంట్లో, భారత్ ఫిబ్రవరి 23న పాకిస్తాన్తో ప్రతిష్టాత్మక మ్యాచ్లో తలపడనుంది, ఇది ఈ టోర్నీని మరింత ఉత్కంఠభరితంగా మారుస్తుంది. భవిష్యత్తులో, బీసీసీఐ పాకిస్తాన్కు తన జట్టు పంపడాన్ని నిరాకరించడం, అలాగే జెర్సీపై "పాకిస్తాన్" పేరును ముద్రించడంలో విరుద్ధ అభిప్రాయాలను వ్యక్తం చేయడం ఈ వివాదం కొనసాగుతోంది. 2025 ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రపంచ క్రికెట్ కోసం ఒక ప్రతిష్టాత్మకమైన ఈవెంట్గా మారింది. ఈ టోర్నీని పాకిస్తాన్ లో నిర్వహించేందుకు నిర్ణయించబడ్డప్పటికీ, భద్రతా కారణాల వల్ల భారత జట్టు పాకిస్తాన్ లో ఆడటానికి నిరాకరించింది. అయితే, ఈ టోర్నీకి సంబంధించి పీసిబీ (పాకిస్తాన్ క్రికెట్ బోర్డు), బీసీసీఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి) మధ్య విభేదాలు ఇంకా కొనసాగుతున్నాయి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్లో జరగనుంది, ఇది 1996 వరల్డ్ కప్ తరువాత పాకిస్తాన్లో జరిగిన మొదటి ఐసిసి ఈవెంట్.

### భారీ రికార్డుకు రెండు వికెట్ల దూరంలో

## అర్ష్ దీప్ సింగ్

టీమ్ఇండియా యువ ఫాస్ట్బౌలర్ అర్ష్దీప్ సింగ్ టీ20ల్లో భారీ రికార్డుకు అతి చేరువలో ఉన్నాడు. అతను టీ20ల్లో మరో రెండు వికెట్లు పడగొడితే పొట్టి ఫార్మాట్లో ఎక్కువ వికెట్లు తీసిన భారత బౌలర్గా నిలవనున్నాడు. జనవరి 22 నుంచి ఇంగ్లాండ్తో జరగనున్న ఐదు టీ20 సిరీస్కు అర్ష్దీప్ ఈ రికార్డు అందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ జాబితాలో స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ (96 వికెట్లు, 80 మ్యాచ్లు) టాప్లో ఉన్నాడు. అర్ష్దీప్ (95 వికెట్లు, 60 మ్యాచ్లు) రెండో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్తో జరిగే సిరీస్లో ఈ యంగ్ పేసర్ ఐదు వికెట్లు పడగొడితే టీ20ల్లో 100 వికెట్లు సాధించిన తొలి భారత బౌలర్గా చరిత్ర సృష్టిస్తాడు. టీ20ల్లో అర్ష్దీప్ సింగ్కు మంచి రికార్డు ఉంది. గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్లో భారత్ ఛాంపియన్గా నిలవడంలో ఇతను కీలకపాత్ర పోషించాడు. 8 మ్యాచ్లో కలిపి 17 వికెట్లు సాధించాడు. ఇంగ్లాండ్తో టీ20, వన్డే సిరీస్కు ఎంపికైన అర్ష్దీప్.. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులోనూ చోటు దక్కించుకున్నాడు.

**టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్లు**

యుజ్వేంద్ర చాహల్ – (96 వికెట్లు, 80 మ్యాచ్లు)
అర్ష్దీప్ సింగ్ – (95 వికెట్లు, 60 మ్యాచ్లు)
భువనేశ్వర్ కుమార్ – (90 వికెట్లు, 87 మ్యాచ్లు)
జస్ప్రీత్ బుమ్రా – (90 వికెట్లు, 70 మ్యాచ్లు)
హార్దిక్ పాండ్య – (89 వికెట్లు, 109 మ్యాచ్లు)

భారత్, ఇంగ్లాండ్ ఐదు టీ20ల సిరీస్ షెడ్యూల్
జనవరి 22 – తొలి టీ20 (కోల్కతా)
జనవరి 25 – రెండో టీ20 (చెన్నై)
జనవరి 28 – మూడో టీ20 (రాజ్కోట్)
జనవరి 31 – నాలుగో టీ20 (పుణె)
ఫిబ్రవరి 2 – ఐదో టీ20 (ముంబయి)



### ఇంగ్లండ్ తో టీ20 సిరీస్..

## ఎవరవుతారో స్టార్ బ్యాటర్?



ఇంగ్లండ్ – భారత్ టీ20 సిరీస్ కు రంగం సిద్ధమైంది. ఐదు టీ20ల సిరీస్లో భాగంగా ఈ నెల 22న తొలి మ్యాచ్ కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్లో జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ సిరీస్లో అదరగొట్టే బ్యాటర్ ఎవరు అనే చర్చ క్రికెట్ అభిమానుల్లో మొదలైంది. ఈ విషయంలో మీరేమనుకుంటున్నారు. అంచనాలు ఎక్కువగా ఉన్న సూర్య కుమార్ యాదవ్, తిలక్ వర్మ, సంజు శాంసన్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డిలో ఎవరికి ఆ అవకాశం దక్కుతుంది

## టీమ్ కెప్టెన్ మారటంపై రిషబ్ పంత్ షాకింగ్ కామెంట్స్

ఐపీఎల్ 2025 సీజన్లో చాలా మంది కెప్టెన్లు టీమ్ మారాల్సి వచ్చింది. గత మూడు సీజన్లలో ఢిల్లీ క్యాపిటల్స్కి కెప్టెన్సీ చేసిన రిషబ్ పంత్, ఐపీఎల్ 2025 సీజన్లో లక్నో సూపర్ జెయింట్స్ టీమ్కి ఆడబోతున్నాడు. గత మూడు సీజన్లలో లక్నో సూపర్ జెయింట్స్కి కెప్టెన్గా వ్యవహరించిన కెఎల్ రాహుల్, 2025 సీజన్లో ఢిల్లీ క్యాపిటల్స్కి ఆడబోతున్నాడు. కేకేఆర్కి ఐపీఎల్ 2024 టైటిల్ అందించిన శ్రేయాస్ అయ్యర్, వచ్చే సీజన్లో పంజాబ్ కింగ్స్కి ఆడబోతున్నాడు..

పంజాబ్ కింగ్స్, శ్రేయాస్ అయ్యర్ కోసం రూ.26.75 కోట్లు ఖర్చు చేయగా, రిషబ్ పంత్ కోసం ఏకంగా రూ.27 కోట్లు చెల్లించేందుకు సిద్ధమైంది లక్నో సూపర్ జెయింట్స్.. ఐపీఎల్ 2025 సీజన్లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్గా రిషబ్ పంత్ వ్యవహరిస్తాడని అధికారికంగా ప్రకటించాడు ఆ జట్టు యజమాని సంజీవ్ గోయింకా.. 'నేను రిజల్ట్ కంటే ఎక్కువగా ప్రాసెస్ మీద ఫోకస్ పెడతాను. ప్రయత్నం సరిగ్గా ఉంటే ఫలితం అదే వస్తుంది. ఎలాగైనా టీమ్ని గెలిపించాలనే మనస్తత్వం నాది. టీమ్లో వాతావరణం బాగుండేలా కాపాడుకుంటూ, వ్యక్తిగత ప్రదర్శన మీద కాకుండా టీమ్ పర్ఫామెన్స్ మీద ఎక్కువ ఫోకస్ పెడతాను...గత రెండు మూడు సీజన్లలో నేను నేర్చుకున్నది ఏంటంటే కెప్టెన్ అనేవాడు, ఎప్పుడూ యాక్టీవ్గా ఉండాలి. మిగిలిన ప్లేయర్లతో వీలైనంత ఎక్కువగా కలిసిపోవాలి. అప్పుడు టీమ్లోని మిగిలిన ప్లేయర్ల సమస్యలు, ఇబ్బందులు తెలుస్తాయి. ఐపీఎల్లో విదేశీ ప్లేయర్లు కూడా ఉంటారు. వారితో ఎంత వరకూ కలవాలో అంతే కలవాలి. అదే చాలా పెద్ద ఛాలెంజ్..

వారికేం కావాలో ఇస్తూ, మనకి కావాల్సింది తీసుకోవాలి. నేను ఎప్పుడూ పర్సెంటేజ్ లెక్కలపైనే ఫోకస్ పెడతాను. అన్ని మ్యాచుల్లో గెలవడం కాని పని. అయితే కనీసం 70 శాతం మ్యాచుల్లో గెలిస్తే ప్లేఆఫ్స్ చేరొచ్చు...

ఐపీఎల్ 2025 వేలం సమయంలో పంజాబ్ కింగ్స్కి వెళ్తానేమో కాస్త కంగారుపడ్డాను. ఎందుకంటే వారి పర్సులో రూ.110 కోట్లు ఉన్నాయి. ఏ ప్లేయర్ని అయినా కొనగలరు..' అంటూ కామెంట్ చేశాడు రిషబ్ పంత్..

ఐపీఎల్లో మోస్ట్ సక్సెస్ఫుల్ కెప్టెన్లలో ఒకడిగా రిషబ్ పంత్ పేరు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశాడు లక్నో సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ గోయింకా.. 'ఐపీఎల్లో బెస్ట్ ప్లేయర్లలో రిషబ్ పంత్ ఒకడు. ఇతనిలాంటి ప్లేయర్ని నేను ఇంతవరకూ చూడలేదు... అతను ఇంకా 10–15 సీజన్లు ఆడతాడు. వాటిల్లో కనీసం 5–6 టైటిల్స్ గెలుస్తాడు.. మాహీ, రోహిత్ తర్వాత రిషబ్ పంత్ పేరే చెబుతారు..' అంటూ కామెంట్ చేశాడు సంజీవ్ గోయింకా..





## వైష్ణవికి హ్యాట్రిక్

### మలేషియాపై 2 ఓవర్లలోనే టీమిండియా విక్టరీ

ఐసీసీ అండర్ 19 ఉమెన్స్ టీ20 ప్రపంచ కప్ లో టీమిండియా మరో విక్టరీ కొట్టింది. ఇప్పటికే మొదటి మ్యాచ్ లో గెలిచిన మహిళల అండర్ 19 టీమిండియా జట్టు%ొా% ఇవాళ రెండవ విజయాన్ని నమోదు చేసుకుంది. తమ ప్రత్యర్థి మలేషియా తో ఇవాళ రెండవ మ్యాచ్ ఆడింది మహిళల టీమ్ ఇండియా జట్టు. అయితే ఈ మ్యాచ్లో మలేషియా పైన 10 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది భారత్. 32 పరుగుల లక్ష్యాన్ని కేవలం 2.5 ఓవర్లలోనే%ొా% చేదించి విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో టీమిండియా బౌలర్ వైష్ణవి హ్యాట్రిక్ కూడా సాధించింది. ఈ మ్యాచ్ లో హ్యాట్రిక్ వికెట్లు తీయడమే కాకుండా ఐదు వికెట్లు పడగొట్టింది.

ఐసీసీ అండర్ 19 ఉమెన్స్ టి20 ప్రపంచ కప్ లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్ లో మొత్తం నాలుగు ఓవర్లు వేసింది వైష్ణవి శర్మ. ఆమె వేసిన నాలుగు ఓవర్లలో%ొా% 20 బంతుల్లో ఒక్క పరుగు కూడా రాలేదు. ఆమె నాలుగు ఓవర్లలో కేవలం ఐదు పరుగులు ఇచ్చి ఏకంగా ఐదు వికెట్లు తీయడం జరిగింది. ఇందులో హ్యాట్రిక్ కూడా ఉంది. ఇలా టి20 మ్యాచ్ లో హ్యాట్రిక్ తీయడం వైష్ణవి శర్మకు మొదటిసారి కావడం విశేషం. వైష్ణవి శర్మ ఐదు వికెట్లు పడగొట్టడంతో మలేషియా కోలుకోలేకుండా%ొా% పోయింది. దీంతో మొదట బ్యాటింగ్ చేసిన మలేషియా మహిళల అండర్ 19 జట్టు 31 పరుగులకు ఆల్ అవుట్ అయింది.

14.3 ఓవర్లు వాడిన మలేషియా మహిళల అండర్ 19 జట్టు%ొా% 31 పరుగులకు కుప్పకూలింది. ఇక మలేషియా అండర్ 19 మహిళల జట్టులో%ొా% ఏకంగా నలుగురు డకౌట్ అయ్యారు. ఒక్కరు కూడా సింగిల్ డిజిట్ దాటలేదు. ఓపెనర్ నూర్ ఆలియా ఐదు పరుగులు చేయగా హుస్నా ఐదు పరుగులు చేసింది. ఈ ఇద్దరు బ్యాటర్ లే ఐదు పరుగులు చేయగలిగారు. మిగతా ఆటగాళ్లు అంతా ఒకటి, లేదా రెండు పరుగులు మాత్రమే చేశారు. ఇక మలేషియా మహిళల అండర్ 19 జట్టు సారధి నూర్ ధనియా ఒకే ఒక పరుగు చేసి వైష్ణవి శర్మ బౌలింగ్ లో క్యాచ్ అవుట్ అయింది.

ఇక 32 పరుగుల లక్ష్యాన్ని చేదించే క్రమంలో టీమిండియా అండర్–19 మహిళల జట్టు ఆచితూచి ఆడడం జరిగింది. ఒక్క వికెట్ నష్టపోకుండా 32 పరుగులు చేసి పదవికెట్ల తేడాతో విజయం సాధించింది టీమిండియా మహిళల జట్టు. గొంగడి త్రిష 27 పరుగులు చేయగా కమలిని నాలుగు పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. ఈ తరుణంలోనే ఐసీసీ అండర్ 19 ఉమెన్స్ %ు%20 ప్రపంచ కప్ లో టీమిండియా మరో విక్టరీ కొట్టింది. ఈ విజయంతో టీమిండియా ఇప్పటి వరకు రెండు మ్యాచ్ లు గెలిచింది.



## తొలి మ్యాచ్‌లో రికార్డుల ఊచకోత..

## లిస్ట్‌లో టీమిండియా డేంజరస్ ప్లేయర్లు



జనవరి 22 నుంచి కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య 5 మ్యాచ్ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్లో హార్దిక్ పాండ్యా, అర్ష్దీప్ సింగ్ సెంచరీలకు చేరువలో ఉండగా.. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా సిక్సర్ల పరంగా రికార్డు నెలకొల్పాడు. దాదాపు రెండున్నర నెలల తర్వాత మరోసారి భారత క్రికెట్ జట్టు టీ20 అంతర్జాతీయ క్రికెట్ సిరీస్లో పాల్గొనబోతోంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు కెప్టెన్ జోస్ బట్లర్ నాయకత్వంలోని జట్టును ఢీ కొట్టేందుకు సిద్ధమైంది. టీమిండియా తమ సన్నాహాలను కాస్త మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నించే క్రమంలో ఇంగ్లండ్ లాంటి బలమైన జట్టును సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమ్ ఇండియా ఢీ కొట్టనుంది. కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్లో జనవరి 22 నుంచి ప్రారంభమయ్యే ఈ సిరీస్లో 5 మ్యాచ్లు ఆడాల్సి ఉంది. ఈ సమయంలో చాలా మంది భారతీయ ఆటగాళ్లు తమ పేర్లపై కొన్ని ప్రత్యేక రికార్డులను సృష్టించవచ్చు. ఇది మొదటి మ్యాచ్లో అలాగే మొత్తం సిరీస్లో సాధ్యమవుతుంది.

**టీ20 సిరీస్లో ఈ రికార్డులపై ఓ కన్నేసి ఉంచాల్సిందే..**

ముందుగా మరో 5 సిక్సర్లు కొట్టాల్సిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గురించి చెప్పుకుందాం. భారత కెప్టెన్ మొదటి మ్యాచ్లో లేదా మొత్తం సిరీస్లో 5 సిక్సర్లు కొడితే, అతను టీ20 ఇంటర్నేషనల్లో 150 సిక్సర్లు కొట్టిన నాల్గవ బ్యాట్స్మెన్ అవుతాడు. ప్రస్తుతం అతని పేరిట 145 సిక్సర్లు ఉన్నాయి. అయితే ఈ రేసులో ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ (146) కూడా ఉన్నాడు.

సిక్సర్ల గురించి మాట్లాడితే, టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ కూడా సిక్సర్ల సెంచరీని పూర్తి చేయడానికి దగ్గరగా ఉన్నాడు. హార్దిక్ పాండ్యా ప్రస్తుతం అతని పేరు మీద 88 సిక్సర్లు కలిగి ఉన్నాడు. మొత్తం సిరీస్లో 12 సిక్సర్లు కొట్టడం ద్వారా, అతను 100 టీ20ఐ సిక్సర్లు కొట్టిన నాల్గవ భారతీయుడిగా మారనున్నాడు.

టీమ్ ఇండియా ఫాస్ట్ బౌలర్ అర్ష్దీప్ సింగ్ కూడా సెంచరీకి చేరువలో ఉన్నాడు. అతను మొదటి మ్యాచ్లోనే రాణించగలడు. ఇప్పటి వరకు 60 టీ20 మ్యాచ్లు ఆడిన అర్ష్దీప్ 95 వికెట్లతో తొలి మ్యాచ్లోనే 5 వికెట్లు పడగొట్టి అద్భుతాలు సృష్టించగలడు. అయితే, 5 మ్యాచ్ల సిరీస్లో 100 వికెట్లు తీయడం అతనికి సాధ్యమే. ఈ ఘనత సాధించిన తొలి భారత బౌలర్గా కూడా రికార్డులకెక్కవచ్చు. వికెట్ల సెంచరీ పూర్తయినా, చేయకపోయినా, అర్ష్దీప్ ఖచ్చితంగా భారత్ తరపున అత్యధిక టీ20 వికెట్లు తీసిన బౌలర్గా మారగలడు. దీని కోసం అతనికి కేవలం 2 వికెట్లు మాత్రమే అవసరం. అతను యుజ్వేంద్ర చాహల్ (96)ను వదిలివేస్తాడు.

ఛాంపియన్స్ ట్రోఫీలో చోటు కోల్పోయిన సంజూ శాంసన్, ఇంగ్లాండ్పై తన సత్తాను చాటేందుకు సిద్ధమయ్యాడు. 1000 టీ20 పరుగులను పూర్తి చేసే ఛాన్స్ ఉంది. అతను ప్రస్తుతం 810 పరుగులతో ఉన్నాడు. ఈ సిరీస్లో 190 పరుగులు చేయడం ద్వారా ఈ ఘనత సాధించిన 12వ భారత బ్యాట్స్మెన్గా అవతరించాడు. శాంసన్ 190 పరుగులు కొట్టే క్రమంలో సిక్సర్లు కొట్టడం సహజం. 4 సిక్సర్లు కొడితే టీ20లో 50 సిక్సర్లు పూర్తి చేస్తాడు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
22 జనవరి 2025



suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా



## 'డియర్ కృష్ణ' బిగ్ టికెట్

పి.ఎన్.బి సినిమాస్ బ్యానర్ పై రూపొందిన యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ 'డియర్ కృష్ణ' చిత్రం నుంచి తాజాగా బిగ్ టికెట్ రిలీజ్ అయింది. హీరో ఆది నటిస్తున్న శాంబల చిత్రం సెట్ కు ఈ రోజు డియర్ కృష్ణ మూవీ టీమ్ వెళ్లింది. ఆది సాయికుమార్ చేతుల మీదుగా బిగ్ టికెట్ ను విడుదల చేశారు. అక్షయ్ హీరోగా, 'ప్రేమలు' చిత్రంతో తెలుగు వారికి దగ్గరైన బ్యూటీ మమిత బైజు, మరో బ్యూటీ ఐశ్వర్య హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం నుంచి విడుదలైన ట్రైలర్ సోషల్ మీడియాలో దూసుకెళ్తుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రం జనవరి 24న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్దం అవడంతో మూవీ యూనిట్ హీరో ఆదితో బిగ్ టికెట్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని చూసే ప్రేక్షకులకు ఓ శుభవార్త కూడా అందించారు చిత్ర నిర్మాత పి.ఎన్. బలరామ్. మొదటి 100 టికెట్ల బుకింగ్‌లో ఒక టికెట్ ను డిపింగ్ పద్దతి ద్వారా ఎంపిక చేసి ఆ టికెట్ దారుడికి రూ. 10000 క్యాష్ బ్యాక్ కింద, శ్రీ కృష్ణుడి బహుమతిగా అందించనున్నట్ల రచయిత నిర్మాత పి.ఎన్. బలరామ్ తెలిపారు. ఇదే పద్దతిని మొదటి వారం రోజుల పాటు కొనసాగించనున్నట్లు చెప్పారు. యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి.



## పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో 'త్రిబాణధారి బార్భరిక్'

కంటెంట్ బేస్డ్, యూనిక్ కాన్సెప్ట్ చిత్రాలను ఆడియెన్స్ ఎక్కువగా ఆదరిస్తున్నారు. కొత్త పాయింట్‌ను సరికొత్తగా చెప్పే మేకర్ల కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే 'త్రిబాణధారి బార్భరిక్' అంటూ సరికొత్త పాయింట్‌తో రాబోతున్నారు. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న 'బార్బరిక్' మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను,సత్యం రాజేష్, క్రాంతి కిరణ్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేశాయి. సత్య రాజ్, వశిష్ట, సత్యం రాజేష్ ఇలా ప్రతీ ఒక్కరి పాత్రలకు ఎంత ప్రాముఖ్యత ఉందో టీజర్ చూస్తే తెలుస్తోంది. మరీ ముఖ్యంగా సత్య రాజ్ కనిపించిన తీరు, డిఫరెంట్ లుక్స్, నటించిన విధానం ఈ సినిమాకు హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది. టీజర్‌లోని విజువల్స్, ఆర్ఆర్, మేకింగ్ స్టాండర్డ్స్ అన్నీ కూడా నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి.

## కపూర్ గాళ్ దూసుకొస్తోంది

ఈ సంవత్సరం తెరపై కొత్త జంటల ట్రీట్ పుష్కలంగా ఆస్వాధించే వీలుంది. కొత్తతరం తారలు హిందీ చిత్రసీమకు పరిచయం అవుతున్నారు. వీరిలో షారూఖ్ నటవారసురాలు సుహానా ఖాన్, శ్రీదేవి చిన్న కూతురు ఖుషి కపూర్.. సంజయ్ కపూర్ కుమార్తె సానయ కపూర్ ఉన్నారు. సుహానా ఖాన్ తన తండ్రి షారూఖ్ తో కలిసి భారీ యాక్షన్ చిత్రం కింగ్‌లో నటిస్తోంది. మరోవైపు ఖుషి కపూర్ నటించిన %-%లవ్ యాపా%-% ఈ నెలలో విడుదలకు రానుంది. రొమాంటిక్ కామెడీలో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ సరసన ఖుషి నటించింది. మరోవైపు సానయా కపూర్ ఈపాటికే డెబ్యూ నాయికగా పరిచయం కావాల్సి ఉన్నా మొదటి సినిమా మధ్యలోనే ఆగిపోయింది. ఆ తర్వాత విక్రాంత్ మాస్సే సరసన ఓ చిత్రానికి ఎంపికైంది. తాజా సమాచారం మేరకు తన రెండో సినిమా ఖరారు కానుంది. నవతరం కథానాయకుడు అభయ్ వర్మ సరసన షనాయ కపూర్ జంటగా నటించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఫిల్మ్‌ఫేర్ వివరాల ప్రకారం.. ఈ జంట కొత్త ప్రాజెక్ట్ కోసం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అధికారికంగా సంతకం చేయకపోయినా త్వరలోనే చిత్రబృందం నుంచి ప్రకటన వెలువడనుందని తెలుస్తోంది. ఈ చిత్రానికి సుజాత్ సౌదాగర్ దర్శకత్వం వహిస్తారు. యంగ్ హీరో అభయ్ వర్మ ఇటీవల ముంజ్యతో భారీ విజయం అందుకున్నారు. షనాయ కపూర్ రొమాంటిక్ డ్రామా ఆంఖోన్ కి గుస్తాఖియాన్ ఇప్పటికే సెట్స్ పై ఉంది. ఇందులో విక్రాంత్ మాస్సే కథానాయకుడు. అభయ్ వర్మతో రెండో సినిమాలో షనాయ నటించే అకాశం అందుకుంది. రాక్ ఆన్ 2 , బొంబై మేరీ జాన్ వంటి చిత్రాలకు పనిచేసిన సుజాత్ సౌదాగర్ ఈసారి కొత్త జంటతో ప్రేమకథా చిత్రానికి దర్శకత్వం వహించనున్నారని తెలుస్తోంది. దర్శకుడు ఇప్పటికే నిరూపించారు. అందువల్ల తాజా ప్రాజెక్ట్ పై భారీ అంచనాలేర్పడ్డాయి.



## సిధ్ శ్రీరామ్ మ్యూజికల్ కాన్సర్ట్

ప్రముఖ సింగర్ సిధ్ శ్రీరామ్ హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ నిర్వహించబోతోన్నాడు. ఫిబ్రవరి 15న ఈ లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్‌ను మూవ్78 లైవ్ సంస్థ ప్లాన్ చేసింది. ఈ కాన్సర్ విశేషాల్ని తెలియజేసేందుకు మూవ్78 లైవ్ సంస్థ సీఈవో నితిన్ కనకరాజ్, సింగర్ సిధ్ శ్రీరామ్ మీడియా ముందుకు వచ్చారు. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో.. సింగర్ సిధ్ శ్రీరామ్ మాట్లాడుతూ.. 'గత పదేళ్ల నుంచి తెలుగు ఆడియెన్స్ ఎంతో ప్రేమను కురిపిస్తూనే ఉన్నారు. నాకు తెలుగులోనే ఎక్కువ మంది అభిమానులున్నారు. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ చేశాను. మళ్లీ ఇప్పుడు చేయబోతోన్నాం. ఈ కాన్సర్ట్‌లో నా పాటలతో పాటుగా 80, 90వ దశకంలో వచ్చిన మెలోడీ పాటల్ని కూడా పాడతాను. నేను ప్రస్తుతం తెలుగు నేర్చుకుంటున్నాను. నాకు ఓ ఏడాది టైం ఇవ్వండి తెలుగులో ఫ్లూయెంట్‌గా మాట్లాడేందుకు ప్రయత్నిస్తాను' అని అన్నారు. నితిన్ కనకరాజ్ మాట్లాడుతూ.. 'సిధ్ శ్రీరామ్‌తో మూడేళ్ల తరువాత మళ్లీ హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ నిర్వహిస్తున్నాం. ఫిబ్రవరి 15న ఈ ఈవెంట్‌ను నిర్వహించబోతోన్నాం. ఈ కాన్సర్ట్ ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ కోసం, యూత్ కోసం ఏర్పాటు చేస్తున్నాం. నాకు పర్సనల్‌గా సిధ్ శ్రీరామ్ అంటే చాలా ఇష్టం.



## 'లైలా' సెకండ్ సింగిల్ ఇచ్చుకుందాం బేబీ

మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'లైలా'. రీసెంట్‌గా రిలీజైన టీజర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో విశ్వక్సేన్ అమ్మాయి- అబ్బాయిగా కనిపించనున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. 'లైలా' ఫస్ట్ సింగిల్ సోనూ మోడల్ వీడియో సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. సెకండ్ సింగిల్ 'ఇచ్చుకుందాం బేబీ' జనవరి 23న రిలీజ్ కానుంది. లీడ్ పెయిర్ రొమాంటిక్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేసిన సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. ఆకాంక్ష శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు.



## 'తండేల్' థర్డ్ సింగిల్

యువ సామ్రాట్ నాగ చైతన్య మచ్ అవైటెడ్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అల్లుఅరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతాఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్లు బ్లాక్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి. ఫస్ట్ సింగిల్ "బుజ్జి తల్లి" సెన్సేషనల్ హిట్ అయింది. రీసెంట్ గా రిలీజైన సెకండ్ సింగిల్ "నమో నమః శివాయ" సెన్సేషన్ క్రియేట్ చేసింది. థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'తండేల్' థర్డ్ సింగిల్ బ్లాక్ బస్టర్ లవ్ సాంగ్ హైలెస్సో హైలెస్సా జనవరి 23న రిలీజ్ కానుంది. సముద్ర తీరంలో రగ్గడ్ లుక్ లో లవ్లీ స్మైల్ తో నిలుచుకున్న నాగ చైతన్య, ఎదురుగా బ్యూటీఫుల్‌గా డ్యాన్స్ చేస్తూ సాయి పల్లవి కనిపించిన సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్




'బ్లడ్ డొనేషన్ సొసైటీకి చాలా గొప్ప డొనేషన్. మీరు ఇచ్చే ప్రతిరక్తపు బిందువు చాలా జీవితాలని నిలబెడుతుంది. ఈ గొప్ప కార్యక్రమం ముందుకు తీసుకెళ్లడానికి ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షోని నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ కుటుంబసమేతంగా వచ్చి ఈ షోలో పాల్గోవాలని కోరుకుంటున్నాను. ఆడియన్స్ ఖర్చు చేసిన ప్రతి ఒక్క రూపాయి తిరిగి సమాజ సేవకే ఉపయోగపడుతుంది' అన్నారు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి. ఎన్టీఆర్ ట్రస్ట్ అద్వర్యంలో ఫిబ్రవరి15న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షో జరగనుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్, ఎన్టీఆర్ ట్రస్ట్ సిఈవో రాజేంద్ర కుమార్, ఎన్టీఆర్ ట్రస్ట్ సివోవో గోపి పాల్గొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. మా ఆహ్వానం అంగీకరించి ఇక్కడికి విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు. నాన్ననందమూరి తారక రామారావు .. అలా పిలిస్తే మీకు ఇష్టం ఉండదు.. మన అన్ననందమూరి తారక రామారావు .. ఆయన చాలా కష్టపడి పైకి వచ్చిన మహోన్నత వ్యక్తి. ప్రజలే దేవుళ్ళు అని భావించి బడుగు బలహీన వర్గాల కోసం, రాష్ట్ర ప్రజల కోసం వాళ్ళ భవిష్యత్తు కోసం ఏమీ ఆశించకుండా రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ప్రజల కోసం విప్లవాత్మకమైన పథకాలను ఎంతో ధైర్యంతో ముందుకు తీసుకువెళ్లారు. రెండు రూపాయలకి కిలో బియ్యం, ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు.. ఇలా ఎన్నో పథకాలు తెలుగు జాతిని, ప్రజల్ని మనసులో పెట్టుకొని ముందుకు తీసుకువెళ్లారు. మన ప్రజా నాయకుడు నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజలకు విద్య, వైద్య, ఆరోగ్యం అందుబాటులో వుండాలని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ని స్థాపించారు. అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం సహాయం తీసుకోకుండా 28 ఏళ్లుగా ఈ ప్రయాణం కొనసాగుతోంది. ఎన్ తమన్ .. సారీ నందమూరి తమన్ (నవ్వుతూ). మా టీం ఆయన్ని కలసిన వెంటనే ఆయన ఒప్పుకున్నారు. మా ట్రస్ట్ తరపున ఆయనకి హృదయపూర్వక ధన్యవాదాలు. ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షోని నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ కుటుంబసమేతంగా వచ్చి ఈ షోలో పాల్గోవాలని కోరుకుంటున్నాను. టికెట్స్ బుక్ మై షోలో అందుబాటులో వుంటాయి అన్నారు.

## 'ఒక పథకం ప్రకారం' హీరో సాయిరాం శంకర్




'143', 'బంపర్ ఆఫర్' వంటి చిత్రాలతో ప్రామిసింగ్ హీరో అనిపించుకున్న సాయిరాం శంకర్ నుండి రాబోతోన్న మరో విభిన్న కథా చిత్రం 'ఒక పథకం ప్రకారం'. దర్శకుడు వినోద్ కుమార్ విజయన్ ఈ చిత్రాన్ని తన వినోద్ విహాన్ ఫిల్మ్స్ బ్యానర్‌తో పాటు గార్లపాటి రమేష్ విహారి సినిమా హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌తో కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను తెలిపేందుకు మంగళవారం హైదరాబాద్‌లో చిత్రయూనిట్ మీడియా సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హీరో సాయిరామ్ శంకర్ మాట్లాడుతూ... "ఒక పథకం ప్రకారం' సినిమాలో నాది లాయర్ పాత్ర. అందుకే డైరెక్టర్, నిర్మాత, నేను ఇలా లాయర్ గెటప్‌లో వచ్చాం. ఈ సినిమాలో నా పేరు సిద్ధార్థ నీలకంఠ. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు క్రిమినల్ లాయర్‌ని. క్రిమినల్ లాయరా? లేక క్రిమినలా? జరిగిన క్రైమ్‌తో ఈ లాయర్‌కు సంబంధం ఉందా? లేదా? ఇలా ఈ సినిమా క్రైమ్ సస్పెన్స్‌తో ఇంటెన్సిటీ థ్రిల్లింగ్ ఇస్తుంది. దర్శకుడు వినోద్ విజయన్ ప్రొడ్యూస్ చేసిన ఒక సినిమా బెర్లిన్ అవార్డ్‌ను గెలుచుకుంది. 'ఒట్టాల్' అనే ఆ సినిమా నేషనల్ అవార్డును కూడా గెలుచుకుంది. అంటే ఆయన నేషనల్ అవార్డ్ విన్నర్. వినోద్‌తో నాకు 2005 నుండి పరిచయం ఉంది. అప్పటి నుండి మా మధ్య స్నేహం నడుస్తూనే ఉంది. ఎప్పుడూ సినిమా చేయడానికి కుదరలేదు. కానీ ఈ కథ చెప్పినప్పుడు నేచరే పంపించి ఉంటుందని అనిపించింది. వినోద్‌తో పాటు వినీత్ అనే అతను ఈ సినిమా చేయాలని అనుకున్నప్పుడు, వారిద్దరూ నాకు కామన్ ఫ్రెండ్స్ కావడంతో.. ఇద్దరికీ నా పేరే మైండ్‌లో ఉంది. అలా నా దగ్గరకు ఈ కథ వచ్చింది. ఈ సినిమాను నేను చాలా ఇష్టపడి చేశాను. నాకు వచ్చిన గ్యాప్‌ని ఈ సినిమా ఫిల్ చేస్తుంది. స్క్రీన్‌ప్లే, కథ, నన్ను ప్రొజక్ట్ చేసిన విధానం అన్నీ కూడా నాకు వంద శాతం ఉపయోగపడే సినిమా. చాలా కొత్తగా ఉంటుంది. సినిమా మొదలైనప్పటి నుండి ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఫీల్ ఇస్తూ.. ఏం జరుగుతుంది అని ప్రేక్షకులు అనుకోకపోతే.. నన్ను తిట్టుకోవచ్చు.. వీడు ఇంతేరా అని మీరు అనుకోవచ్చు. కానీ ఆ ఛాన్స్ ఈ సినిమా ఇవ్వదని నాకు తెలుసు. ఈ సినిమా షూటింగ్ మొదలై రెండు రోజులు షూటింగ్ పూర్తయిన తర్వాత.. నా పాత్రలో చాలా డ్రామా ఉందని అర్థమైంది. 3 రోజుల తర్వాత నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా నుంచి దర్శకుడు తన ఫ్రెండ్‌ని పిలిపించగా.. నెల రోజుల పాటు ఆయన దగ్గర కోచింగ్ తీసుకున్నా. అంత ఇంటెన్సిటి, న్యాచురల్ ఇందులో ఉంటుంది. ఈ సినిమా కోసమే ఇన్ని రోజులుగా వెయిట్ చేస్తున్నానేమో. నిజంగా నా వెయిటింగ్‌కి సరిపడా నాకు ఉపయోగపడే సినిమా ఇది. రెండు అద్భుతమైన సాంగ్స్ ఇచ్చారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గోపీసుందర్. ఇలాంటి పెద్ద పెద్ద సాంకేతిక నిపుణులు ఈ సినిమాకు పనిచేశారు. వీళ్లంతా నేషనల్ అవార్డ్ విన్నర్స్. ఆర్ట్ డైరెక్టర్, మేకప్ మ్యాన్.. ఇలా అందరూ నేషనల్ అవార్డ్ విన్నర్సే. వీళ్లందరూ ఈ సినిమాకు పనిచేయడానికి కారణం వినోద్ విజయ్. వీళ్లందరితో పని చేసే అవకాశం రావడం నా అదృష్టం. వీళ్లందరూ కలిసి మాకు, నాకు కచ్చితంగా ఈ 'ఒక పథకం ప్రకారం' సినిమాతో హిట్ ఇస్తున్నారు. ఈ సినిమాపై ఇంత నమ్మకం ఎందుకంటే.. స్క్రీన్‌ప్లే అలా ఉంటుంది. క్లైమాక్స్ వరకు విలన్ ఎవరో కనిపెట్టలేరు. ఫిబ్రవరి 7న థియేటర్లలో కలుసుకుందాం.. అందరికీ థ్యాంక్యూ" అని చెప్పుకొచ్చారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044